303073

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 806 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 54, సంచిక 351

విజయవాడ సోమవారం 25—3—1968 THE ANDHRA PATRIKA MORNING 6 పుటలు : 12 పైసలు

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	స్వ. ద్వారా రూ. పై.	విజయవాడ ద్వారా రూ. పై.
1 సంవత్సరము	51—00	44—00
6 నెలలు	25—50	22—00
3 నెలల	12—75	11—00
1 నెల	4—25	3—75

మేనేజరు. ఆంధ్రపత్రిక

మునిసిపాలిటీల్లో నీటిసమస్యలు, ఆరోగ్యం, రైయినేజి శాఖల అధ్వాన్న స్థితి

ముఖ్యమంత్రి నిశిత విమర్శ

పన్నుల వసూలు కట్టుదిట్టంగా జరగాలని, సిబ్బంది పెంపుదల నివారించాలని సలహా

రాష్ట్ర పురపాలక సంఘాధ్యక్షుల మండలి వార్షికోత్సవ సభలో ప్రసంగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) దేవరకొండ, మార్చి 24

రాష్ట్రంలోవున్న అన్ని పురపాలక సంఘాలలో ప్రజారోగ్యానికి సంబంధించిన యింజనీరింగు విభాగం ఏం చేస్తున్న తీరు నే డిక్కడి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డియొక్క తీవ్రాగ్రహానికి గురి అయింది.

ముఖ్యముగా నీటి సరఫరా, మురుగు నివారణ, పారిశుద్ధ్యానికి సంబంధించిన అధికారులు చేస్తున్న పని తీరు వారికి చాలా అసంతృప్తిని కలిగించింది.

ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాధ్యక్షుల మండలి పన్నెండవ వార్షికోత్సవానికి ప్రారంభోత్సవం చేసినప్పుడు ముఖ్యమంత్రి, పై అభిప్రాయాలను వెలిబుచ్చారు.

పురపాలక వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ ఎన్. చెంచురామానాయుడు అధ్యక్షతన జూబిలీ హాలులో జరిగిన ఈ సభలోనే మాజీ పురపాలక శాఖా మంత్రి కీ. శే. ఆలపాటి వెంకట్రామయ్య నిలువెత్తు తైలవర్ణచిత్రాన్ని ముఖ్యమంత్రి ఆవిష్కరించడం కూడా జరిగింది.

ప్రజారోగ్య ఇంజనీరింగు విభాగంవారు యెవరికోసం మంచినీటి పథకాలు అమలు చేస్తున్నారో అర్థంకావడం లేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

విజయవాడలో నీటి సరఫరాతో ఎప్పుడూ లోపం వుంటూనే వున్నదని, కనీసం నాలుగయిదు నెలల కొకసారియినా ఇందు గురించి ఫిర్యాదులు వినిపిస్తూ వుంటాయని, తరచుగా తాము విజయవాడ వెడుతూ వుంటాము గనుక స్వయంగా ఈ బాధలను గురించి అనుభవం వున్నదని ముఖ్యమంత్రి అన్నారు.

నిజామాబాదులో 15 లక్షల రూపాయలు ఖర్చుతో ఒక పథకం అమలు జరిపినప్పటికీ, నీరు ఎగువ ప్రదేశాలకు ఎక్కడం అంటూ జరగలేదని, అలాగే పద్దెనిమిది లక్షల ఖర్చుతో నల్గొండలో పథకం అమలు చేశారుగానీ, నీటిని పరీక్షజేసి సరఫరా చేయడం అంటూ లేనేలేదని, ముఖ్యమంత్రి అన్నారు.

ఇందుకు కారకులు ఎవరు ? ఇటువంటి విషయాలను గూర్చి యేమి చేయాలి ?" అని ఆయన తీక్షణ స్వరముతో ప్రశ్నించారు.

పురపాలక శాఖామంత్రి వైపుకు తిరిగి మంత్రి రు ఒకసారి యీ విభాగాన్ని గట్టిగా దులపాలని సూచిస్తున్నానుఅని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

పురపాలకసంఘాలు నీటిసరఫరా కార్యక్రమానికి సంబంధించిన మటుకు వ్యవహారాన్ని నిష్ఠం—లాభం రాని పాపదికపైన కనీసం నడవమని కోరారు. మురుగు నివారణ పెద్ద ఎత్తున పట్టుదలతో, చిత్తశుద్ధితో చేపట్టమని శ్రీ బ్రహ్మానందరెడ్డి విజ్ఞప్తిచేశారు.

"పేద జనం మరికొంత కాలం గుడిసెలలోనే నివసించినా నేను బాధపడను. కానీ వారు నివసించే ప్రాంతాలలో కనీసం త్రాగే నీటికోసం, మురుగునివారణ కోసం పారిశుద్ధ్యం విషయంలో శ్రద్ధ చూపించండి" అని ఆయన పురపాలక సంఘం అధ్యక్షులకు విజ్ఞప్తి చేశారు.

పురపాలక సంఘాలు నూటికి నూరు వంతులు పన్నులు వసూలు చేయకపోవడం కూడా ముఖ్యమంత్రి ఆగ్రహానికి గురి అయింది.

పురపాలక సంఘాల ఆర్థిక స్థోమతును పెంచడానికి ఇటీవలనే ప్రభుత్వం వినోదపు పన్నులో వారికి అందవలసిన కోటాను 5 శాతం మేరకు అనగా 90 నుంచి 95కు పెంచినదన్నారు. కాని దురదృష్టవశాత్తు తాము వసూలు చేసుకొనవలసిన పన్నులు పన్నులు ఎగవేస్తూంటే పూరుకుంటూ ప్రభుత్వంపైపు సహాయం కోసం చూడటం బాగాలేదని ఆయన హెచ్చరించారు.

తమకు తెలిసినంతవరకు, కనీసం 30 శాతం ఎగవేత ఇందులో ఉంటున్నదనీ, ఇందుకు కొంతవరకు అమ్మకపుపన్ను శాఖవారుకూడా బాధ్యులని ఆయన చెప్పారు. వినోదం పన్ను పూర్తిగా వసూలు చేయాలని ఇందుకు అవసరమైన కట్టుదిట్టమైన చర్యలు తీసుకోమని తాము పురపాలకశాఖ డైరెక్టర్‌కు చెప్పి ఉన్నామనికూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

30 శాతం వినోదంపన్ను ఎగవేత అంటే 50 లక్షల రూపాయలవరకు ఏడాదికిఉంటుందన్నారు. అలాగే వృత్తిపన్ను వసూలుకూడా గట్టిగా జరుపమని అడిగారు. వృత్తిపన్ను వసూలుకు డిమాండ్ నోటీసులురావడం కూడా తామెచూడలేదని,ఇట్టిఆదాయమార్గాలు పదిలపరుచుకోవడం అవసరమని ఆయన పురపాలక సంఘాలకు సూచించారు.

(మిగతా 2 వ పేజీలో)

జీపు ప్రమాదంలో ఇద్దరు మృతి

ఒంగోలువద్ద దుస్సంఘటన

ఒంగోలు, మార్చి 24 : కనిగిరిలోని జీవిత బీమాసంస్థ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీ వె. వెంకటేశ్వరరావు, శ్రీ పల్లకి పేరిరెడ్డి నిన్న ఒక జీపు ప్రమాదంలో మరణించారు.

శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ పేరిరెడ్డి కుంటుంబం కలిసి సింగరాయకొండకువెళ్లి పూజచేసికొని తిరిగి వస్తూండగా, ఒంగోలుకు 13 మైళ్లలోని గుండ్లపల్లి సమీపంలో నిన్న సాయంకాలం యీ ప్రమాదం సంభవించింది. డ్రయివరు అకస్మాత్తుగా బ్రేకులు వేయగా, కెల్లు పేలిపోయి, జీపు తల్కిందులయింది అంత శ్రీ వెంకటేశ్వరరావు, శ్రీ పేరిరెడ్డి మరణించార. జీపులోని మరో పది మందికి గాయాలు తగిలాయి. వీరిని ఆసుపత్రిలో చేర్చారు.

పట్టణ సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ టి. వెంకటేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ.వి.)

ఇజ్రేల్‌పై విమర్శకు మండలి విఫలం

పాలస్తీనా సమావేశం వాయిదా: ఆఫ్రో-ఆసియా తీర్మానానికి అమెరికా అభ్యంతరం

న్యూఢిల్లీ, మార్చి 24.

భద్రతామండలి నిన్న రాత్రి మళ్ళీ సమావేశమైనప్పుడుకూడా జోర్డాన్‌పై దాడి చేసినందుకు ఇజ్రేల్‌ను ఖండించాలని ఆఫ్రో—ఆసియన్ వర్గం ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించడంలో విఫలమైంది. ఈ సమస్యను తిరిగి నేటికి వాయిదా వేసింది

ఇజ్రేల్ సైనికచర్యను ఖండిస్తూ భారత్, పాకిస్తాను, సెనెగల్‌లు సంయుక్తంగా ముసాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించాయి. మరొకసారి ఇజ్రేల్ ఇటువంటి చర్యకు పూనుకుంటే సమితి ప్రణాళికలో పేర్కొన్న యా త్రా ల మేరకు తగు చర్యలు తీసుకునే విషయమై మండలి ఆలోచించవలసి వస్తుందనికూడా ఈ తీర్మానంలో పేర్కొనబడింది. దీని అర్థం ఇజ్రేల్‌పై ఆంక్షలు విధించే అవకాశాలు పరిశీలించడమేనని పరిశీలకులు అర్థం చెప్పారు.

సభ్యులందరూ సమర్థించ వీలయ్యే ముసాయిదాను రూపొందించడానికి అంతరంగికసంప్రతింపులు విఫలమైనతర్వాత భారత్, పాకిస్తాన్, సెనెగల్‌లు ఈ ముసాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

ఈ తీర్మానానికి ఆ భ్యంతరం తెలిపిన పాశ్చాత్య దేశాలకు అమెరికా ప్రతినిధి ఆర్థర్ గోల్డ్‌బర్గ్ నాయకత్వం వహించారు.

తప్పు యావత్తు ఇజ్రేల్‌పై నెట్టి ఇజ్రేల్ తన దాడులకు కారణంచూపిన అరబ్ గెరిల్లాల దాడులను విస్మరించినందుకు గోల్డ్‌బర్గ్ అభ్యంతరం తెలిపారు.

అరబ్ స్వాతంత్ర్యయోధుల న్యాయమైన కార్యకలాపాలను నిరోధించయత్నించే ఏ తీర్మానాన్నిగాని తాను సమ్మతించజాలనని అల్జీరియా ప్రతినిధి ప్రకటించారు.

గత గురువారంనాడు జోర్డాన్ గ్రామాలపై ఇజ్రేల్ దాడిచేయడం సమితి ప్రణాళికను, కాల్పుల విరమణ తీర్మానాలను బాహాటంగా ఉల్లంఘించడమేనని ఆఫ్రో—ఆసియను దేశాల తీర్మానం ఖండించింది.

ఆఫ్రో—ఆసియను తీర్మానంపై ఎట్టి నిర్ణయం తీసుకోకుండా భద్రతామండలి సమావేశం రేపు ఉదయానికి (భారత కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి 2—30 గం) వాయిదా వేయబడింది.

స్వీడన్‌వారా హనోయ్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు

స్టాక్‌హోం, మార్చి 24—అమెరికా, స్వీడన్ సంబంధాలు "చల్లబడి"నప్పటికీ హనోయ్‌తో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడానికి అమెరికా ఇటీవల స్వీడిష్ దౌత్య మార్గాలను ఉపయోగించుకొంటున్నదని విదేశాంగ శాఖ వర్గాలవారు నిన్న తెలియజేశారు.

స్వీడన్ హోచిమిన్ ప్రభుత్వంతోను, వీట్‌కాంగ్ రాజకీయ విభాగమైన జాతీయ విమోచన సంఘటనతో గత ఏణ్ణర్థంనుంచి సంబంధాలు పెట్టుకొని వున్నదని ఈ వర్గాలవారు తెలిపారు.

ఐర్లండ్‌లో విమాన విమాదం

61 మంది గల్లంతు

షనాన్, ఐర్లెండ్, మార్చి 24: 61 మంది ప్రయాణికులు గల ఒక ఐరిష్ పారదిమానం నేడు వేల్స్‌కు దూరంగా సముద్రంలో కూలిపోయిందని ఎయిర్ లింగస్ సంస్థ ప్రకటించింది.

కార్క్ (ఐర్లెండ్) నుంచి లండన్ వెడుతున్న ఈవిమానం అయిదువేల అడుగుల ఎత్తున ప్రయాణం చేస్తూన్నట్లు విమానం నుంచి చివరిసారిగా వర్తమానం చేరింది.

తర్వాత సముద్రంలోకి కూలి పోయినట్లు భావించబడుతున్నది. దీనిలో నలుగురు విమాన సిబ్బంది, 54 మంది ప్రయాణీకులు వున్నారు.

ఆకాశంలో తెల్లని వస్త్రగమనాన్నించినట్లు ఒకవొక చూచి, కనుపించిన వైపునకు హెలికాప్టరు బయలుదేరినట్లు కూడా సమాచారం వచ్చింది.

రాయల్ విమానదళం విమానాలు, నౌకాదళం విమానాలు, హెలికాప్టర్లు కూడా వెంటనే బయలుదేరి వెళ్ళాయి.

—:o:—

మునిసిపల్ చైర్మన్ల మండలి అధ్యక్షుడు

హనుమయ్య ఎన్నిక

హైదరాబాద్, మార్చి 24: ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాధ్యక్షుల మండలికి శాసన సభ్యుడు శ్రీ పి.హెచ్.హనుమయ్య నేడు అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

పురపాలక సంఘాధ్యక్షులకు నేడు హైదరాబాద్ పురపాలక సంఘం విందు చేసింది.

విశాఖలో రైల్వే కార్మికుని కాల్చివేత

విశాఖపట్నం, మార్చి 24 : రైల్వే పోలీసు సైనిక, త్రినాథరావు అనే వ్యక్తి నేటి ఉదయం ఇక్కడి ఆగ్నేయ రైల్వే క్వాలిఫికేషన్ యూనిట్‌లో స్కిల్డ్ పోర్టర్ ఎస్. సాంబశివరావు అనే వ్యక్తిని తుపాకితో కాల్చివేయగా అతడు మరణించాడు.

ఆత్మరక్షణకోసం తాను కాల్పులు జరిపానని త్రినాథరావు చెప్పాడు. కాగా సాంబశివరావుకు, త్రినాథరావుకు మధ్య వివాదమే ఈ సంఘటనకు కారణమని కార్మిక సంఘం చెబుతున్నది.

ఆగ్నేయ రైల్వే డివిజనల్ సూపరింటెండెంటు శ్రీ పద్మనాభన్ కాల్పుల సంఘటన జరిగిన ప్రదేశానికి వెళ్లి చూచి, కాల్పుల వల్ల మరణించిన కుటుంబానికి సహాయం చేయగలనని హామీ యిచ్చిన మీదట సమ్మె చేస్తున్న కార్మికులు తిరిగి పనిలో ప్రవేశించారు.

మేజిస్ట్రేట్‌చే శవ పంచాయతిగాని, ఆసుపత్రిలో పోస్టు మార్టంగాని నేటి మధ్యాహ్నం ఒంటి గంటవరకు జరుగలేదు. (స్వ. వి.)

భాషా చట్టంపై సుప్రీంకోర్టులో రిట్

సేఠ్ గోవిందదాస్‌చే దాఖలు: చట్టం రాజ్యాంగ విరుద్ధమని, చెల్లదని వాదం

న్యూఢిల్లీ, మార్చి 24 :

అధికార భాషా చట్టాన్ని రాజ్యాంగ విరుద్ధంగా ప్రకటించి, హిందీని వెంటనే కేంద్ర అధికార భాషగా చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వానికి మాండమస్ రూపంలో ఉత్తర్వును లేదా ఆదేశాన్ని జారీ చేయవలసిందనికోరుతూ, పార్లమెంటు సభ్యుడు హిందీవాదిఅయిన సేఠ్ గోవిందదాస్ సుప్రీంకోర్టులో రిట్ దరఖాస్తును దాఖలుచేశారు.

రాజ్యాంగం హిందీని మాత్రమే అధికార భాష చేయగా, ఈ చట్టం అధికారభాష విషయంలో బహువచనంలో పేర్కొంటున్నదని రాజ్యాంగంలోని 32, 141 అధికరణాల క్రింద దాఖలయిన ఈ రిట్ దరఖాస్తు వివరించింది.

ఈ దరఖాస్తులో పేర్కొనబడిన కారణాలని : (1) 1967 అధికార భాషల (సవరణ) చట్టం ప్రకారం సవరించబడిన 1963 అధికార భాషల చట్టంలోని ఏర్పాట్లు, భారత రాజ్యాంగంలోని 343 నుంచి 351 వరకు ఉన్న అధికరణలకు విరుద్ధంగా ఉన్నది.

(2) ఇంగ్లీషును నిరవధికంగా వినియోగించడానికి అధికారమివ్వటం రాజ్యాంగంలోని 343 నుంచి 351 వరకు ఉన్న అధికరణాలకు వ్యతిరేకం.

(3) భాషా చట్టంలోని 3 (1) అధికరణం కేంద్రంయొక్క అన్ని అధికార అవసరాలకు ఇంగ్లీషును ఉపయోగించేందుకు అధికారం ఇస్తున్నందున, రాజ్యాంగంలోని 344వ అధికరణంలోని ఏర్పాట్లకు ఇది భంగం కలిగిస్తున్నది. అంతేకాక ఈ (3) అధికరణం రాజ్యాంగంలోని 344 (6) అధికరణంక్రింద రాష్ట్రపతికి సంక్రమించిన అధికారాలను కించపరుస్తున్నది. ఈ అధికరణం రాజ్యాంగంలోని అధికరణాలను అధిగమిస్తున్నందున ఇది చెల్లనేరదు.

(4) ఇంగ్లీషు వినియోగాన్ని ఆపివేయాలని ఒక్కరాష్ట్రం కోరకపోయినా, హిందీని కేంద్రం అమలుపరచడంపై ఆ రాష్ట్రం రిట్‌లో చేయవచ్చునని చట్టంలోగల నిబంధన కేంద్రం హిందీని అమలుచేయడానికి ఎన్నటికీ వీలుకలగనివ్వనపోవచ్చు.

(5) ఈ చట్టం రాజ్యాంగంలోని 19 (1) (ఎ), (జి) అధికరణంక్రింద ఈ దరఖాస్తుదారుకు, కొట్లదిమంది ఇతర పౌరులకు సంక్రమించిన ప్రాథమిక హక్కులను రద్దు చేస్తున్నది.

ఈ సవరణ చట్టం భాషా విధానం విషయంలో రాష్ట్రపతి అధికారాలపై కూడా నిర్బంధాలు విధిస్తున్నదని, దరఖాస్తుపేర్కొన్నది. కోర్టువారు గనుక వెంటనే ఆదేశాలు జారీ చెయ్యకపోతే, రాజ్యాంగ నిబంధనల ఉల్లంఘన మరొక 50 సంవత్సరాలదాకాకూడా కొనసాగే పరిస్థితి ఏర్పడిందని దరఖాస్తు వివరించింది.

దేవాలయాల నిర్వహణలో ప్రభుత్వ జోక్యం తగదు

పూరీ శంకరాచార్య ప్రకటన: గోహత్య నిషేధంపై అసహనమైతే మళ్లీ ఉద్యమం

హైదరాబాద్, మార్చి 24—సిక్కులు గురుద్వారాల మాదిరిగాను, మసీదుల మాదిరిగాను, హిందూదేవాలయాలను, వాటి ఆస్తులను నిర్వహణను ప్రభుత్వ జోక్యం లేకుండా హిందువులే వదలి పెట్టాలని పూరీ జగద్గురు శంకరాచార్య నేడిక్కడ చెప్పారు.

నేటి ఉదయం ఇక్కడ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌వద్ద జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో శ్రీ శంకరాచార్య మాట్లాడుతూ పై విధంగా అన్నారు. ఇక్కడ శ్రీ శంకరాచార్యులు నిరంతర యజ్ఞాన్ని దేశారు.

ప్రభుత్వం హిందూ వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శిస్తూ, దేవతా దూషణం చేస్తోందన్నారు. పోలీసు ఉద్యోగులు బూట్లతో ఆలయాలలో ప్రవేశిస్తున్నారనీ, కాని వారు గురుద్వారాలలోనికిగాని, మసీదుల లోనికిగాని జోళ్లతో వెళ్లలేరనీ ఆయనఅన్నారు.

కుటుంబ నియంత్రణ కూడా హిందూ వ్యతిరేక విధానమే అంటూ, దీనివల్ల మెజారిటీగా ఉన్నజాతికి నష్టం కలుగుతుందన్నారు. జనాభాను నిరోధించడానికి తాము పూర్తి వ్యతిరేకమన్నారు. ముస్లింలు ఎంత మాత్రం కుటుంబ నియంత్రణను అవలంబించనీ, ఈ కార్యక్రమాన్ని ఇదే విధంగా అమలు చేసుకుంటూ పోతే, హిందువులు త్వరలోనే మైనారిటీ కాగలరన్నారు.

దేశంలో గోహత్యను నిషేధించడానికి భారత ప్రభుత్వం నిర్దిష్టమైన చర్యలను తీసుకోనికపోతే, త్వరలోనే తమ ఉద్యమాన్ని తిరిగి ప్రారంభించవచ్చునని శ్రీ శంకరాచార్య తెలిపారు. ఈ విషయంలో అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించాలన్నారు. ఈ విషయంలో గుజరాత్ బిల్లు ఆదర్శంగా ఉన్నదని ప్రశంసించారు.

గోహత్య నిషేధసమస్యపై ఎన్నికలకుముందు

(మిగతా 2 వ పేజీలో)

అంతర్జాతీయ అభివృద్ధిపై భారత్ ప్రతిపాదన: అంక్టాడ్ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 24: అంతర్జాతీయ అభివృద్ధికై అనుసరించదగు విధానం పై నేడు సమితి వాణిజ్య అభివృద్ధి మహాసభలో భారత దేశంచేసిన ప్రతిపాదన ఆమోదింపబడింది. దీనిని సమితి మహాసభ తీర్మానాల జాబితాలో చేరుస్తారు.

భారతదేశం చేసిన ప్రతిపాదనపై నేడు మహాసభలో షుమారు రెండు గంటల సేపు తీవ్ర వాదోపవాదాలు జరిగిన అనంతరం యిది ఆమోదింపబడింది.

1970 సంవత్సరంలో ప్రారంభం కానున్న దశాబ్దంలో అంతర్జాతీయఅభివృద్ధి విషయమై సమితి సూత్రాలను నిర్వచించటానికి సభ్య దేశాల భావాలను పరిగణనలోనికి తీసుకోవాలన్న భారత్ ప్రతిపాదనను నేడుమహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. దీనిని వ్యతిరేకిస్తూ బ్రిటన్ చేసిన ప్రతిపాదన ఉపసంహరింపబడటంచేత యిది ఏకగ్రీవంగా ఆమోదింపబడ టానికి వీలు కలిగింది.

ఈ విషయంలో సభ్య దేశాల మనోభావాలు భిన్నంగా వున్నాయని బ్రిటిష్ ప్రతినిధిచేసిన ప్రకటనను భారత ప్రతినిధివర్గం ఉపనాయకుడు శ్రీ కె. బి. లాల్ సవాలు చేశారు.

భారత ప్రతినిధి శ్రీ కె. బి. లాల్ తమ ప్రతిపాదన చేయబూనికి లేచి నిల్చున్నప్పుడు బ్రిటిష్ ప్రతినిధివర్గం ఉపనాయకుడు శ్రీ మార్క్ ఎల్లెన్ అడ్డం వస్తూ మహాసభ కాల పరిమితి తక్కువగా వున్నందున భారత దేశ ప్రతిపాదనను పూరితే గుర్తించితే సరిపోతుందని అన్నారు.

దీనితో మహాసభలో పెద్ద వివాదం చెలరేగింది. బ్రిటిష్ వాదాన్ని అమెరికా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, కెనడా, నార్వే, సమర్థించగా భారత్ ప్రతిపాదనను పాకిస్తాన్, సోవియట్ యూనియన్, ఇతర సోషలిస్ట్ దేశాలలోనూ పలు దేశాలు సమర్థించాయి.

అంత భారత్ తన ప్రతిపాదనకు ఒక సవరణ ప్రతిపాదిస్తూ సభ్యదేశాల భావాల ప్రకారం తీర్మానం రూపొందించాలని పేర్కొనగా బ్రిటన్ దానికి అంగీకరిస్తూ తన ప్రతిపాదనను వెనుకకు సంహరించుకొన్నది.

—:o:—

జాల్ సింధి డామ్ నిర్మాణం

మధ్యప్రదేశ్, మహారాష్ట్రలకు గుజరాత్ నోటీసు

అహమ్మదాబాద్, మార్చి 24: జాల్ సింధి ఆనకట్ట నిర్మాణ కార్యక్రమాన్ని ఎందుకు నిలిపివేయరాదో కారణం తెలుపవలసిందిగా అహమ్మదాబాద్ నగర సివిల్ జడ్జి శ్రీ ఆర్. సి. మంకడ్ నిన్న మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు పంపారు.

మధ్యప్రదేశ్‌లో కూడా ముసలం

భూ మిశిస్తు రద్దుచేయకపోతే ప్రభుత్వాన్ని విడనాడ గలమని ఎస్. ఎస్. పి. బెదరింపు

భోపాల్, మార్చి 24

ఆమోదించబడిన సంయుక్త విధాయక్‌దళ్ కార్యక్రమాల విషయంలో ఏప్రిల్ రెండవ తేదీలోగా ఏదో ఒక సంతృప్తికరమైన ప్రకటన జరుగకపోయినట్లయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి తాము తప్పుకోగలమని, మధ్యప్రదేశ్ సంయుక్త విధాయక్‌దళ్‌లో భాగస్వామిగావున్న సంయుక్త సోషలిస్టుపార్టీ బెదరించింది.

సంయుక్త సోషలిస్టుపార్టీ రాష్ట్ర శాఖ కార్యవర్గం ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ, తాము కోరిన విధంగా ఆలాంటి ప్రకటన జరుగకపోయినట్లయితే రాష్ట్ర మంత్రివర్గంలోని తమ ప్రతినిధులను వెనుకకు పిలిపించి వేయగలమని, అంతేకాకుండా శాసనసభలో పరిశీలనకు వచ్చే సమస్యలపైవాటి యోగ్యతాయోగ్యతలనుబట్టి వోటు చేసే స్వేచ్ఛ తమ పార్టీ ఎం.ఎల్.ఏ. లకు ఇవ్వడం జరుగుతుందని తెలియజేసింది.

ఎస్.ఎస్.పి. సభ్యుడు శ్రీ కల్యాణ్‌జైన్ నిన్న శాసనసభలో మాట్లాడుతూ భూమిశిస్తు రద్దుపై ఏప్రిల్ 2 లోగా సభలో ఒక ప్రకటన జరగకపోతే ప్రభుత్వాన్ని తాము వదలిపెట్టగలమని పేర్కొన్నారు.

రాష్ట్రప్రభుత్వం పనిచేస్తున్న తీరును ఎస్.ఎస్.పి. కార్యవర్గం విమర్శించింది. హెచ్చించబడిన నీటితీరువా రేట్లను వెంటనే ఉపసంహరించుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరింది.

రాష్ట్ర శాసనసభలో నిన్న బడ్జెట్ పద్దులపై చర్చ జరిగిన సమయంలో సంయుక్త విధాయక్‌దళ్ భాగస్వామి పక్షాలయిన పి.ఎస్.పి., ఎస్.ఎస్.పి.ల సభ్యులు ఎగువ ప్రాంతాలలోని వ్యవసాయదారులపై పన్నులను, భూమిశిస్తును రద్దుచేయాలని కోరారు.

పి.ఎస్.పి. వర్గం నాయకుడు శ్రీ సి.పి. తివారీ మాట్లాడుతూ ప్రజల సమస్యలను తెలుసుకోడానికి మంత్రులు జరిపే పర్యటనల సందర్భంలో విధుల కేటాయింపులో కూడా పక్షపాతం చూపిస్తున్నారన్నారు. కొన్ని ప్రాంతాలలో ఈ కేటాయింపు 75 రూపాయలే ఉండగా, మంత్రికిచెందిన ప్రాంతంలో 38 వేల రూపాయలవరకు జరుగుతోందని ఆయన ఆరోపించారు.

ఎస్.ఎస్.పి. వర్గం నాయకుడు శ్రీ ఎస్. పి. చాన్‌పురియా మాట్లాడుతూ రాష్ట్రములో నెలకొని ఉన్న పరిస్థితుల మూలంగా ప్రస్తుత ప్రభుత్వాన్ని సమర్థించడంలో తమ వైఖరిని పునః పరిశీలించవలసి రావచ్చునన్నారు.

రాష్ట్ర శాసనసభలో బడ్జెట్ ఆమోదం జరిగిన వెంటనే శ్రీ గోవిందనారాయణ్ సింగ్ నాయకత్వానగల సంయుక్త విధాయక్‌దళ్ మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడానికి కాంగ్రెసు ప్రతిపక్షం నిర్ణయించింది.

విధాన సభలోని ప్రతిపక్ష నాయకుడు శ్రీ శ్యామ్‌చరన్‌శుక్లా ఈ విషయాన్ని నిన్న పత్రికావిలేఖరులకు తెలియజేశారు

అయితే కాంగ్రెస్ తనకు తానుగా మంత్రివర్గం ఏర్పాటుచేసే సమస్యపై పార్టీలో విభేదాలు ఉన్నాయి. రాజ్యసభ, విధాన పరిషత్‌ల ఎన్నికలు జరిగిన తర్వాత ముఖ్యమంత్రిని కాంగ్రెసుపార్టీలో చేర్పించేందుకు తీవ్ర ప్రయత్నాలు జరుగగలవని తెలుస్తోంది.

—:o:—

జనసంఘం ఊరేగింపుపై రాళ్ళు

ఎనిమిది మందికి గాయాలు :

విజయవాడలో సంఘటన

విజయవాడ, మార్చి 24 యీ సాయంత్రం ఇక్కడ ఇస్లాంపేటలో సుమారు 60 మంది భారతీయ జన సంఘం కార్యకర్తలు జరిపిన వూరేగింపు సందర్భంగా, వెనుకనుంచి కొందరు వ్యక్తులు రాళ్ళు రువ్విన ఫలితంగా, వారిలో ఎనిమిది మందికి గాయాలు తగిలినట్లు తెలిసింది

ఈ సంగటన మీనార్ మసీదు ప్రాంతంలో సంభవించింది వూరేగింపు మసీదు సమీపానికి రాగానే మేళతాళాలు ఆపవలందని కొందరు వ్యక్తులు జనసంఘం కార్యకర్తలను కోరారనీ, ఆ మీదట ఉభయ వర్గాలవారికి వాగ్వివాదం జరిగిందనీ కూడా తెలిసింది

రాళ్ళు దెబ్బలు తగిలిన ఎనిమిది మందిలో ఏడుగురు స్వల్పంగానే గాయపడ్డారు ఒకరు మాత్రం తీవ్రంగా గాయపడినట్లు తెలిసింది

లాడ్జింగ్ అండ్ బోర్డింగ్

విజయవాడలో ప్రసిద్ధి చెందిన బృందావన్ విలాస్‌లో భోజనమునకు లాడ్జింగ్‌నకు ఆధునిక సౌకర్యములు గలవు కార్ల పార్కింగ్ ఫ్యామిలీలకు ప్రత్యేక వసతులు కలవు.
ప్రో: టి కృష్ణమూర్తి, గవర్నరు పేట.

హోలో మియోపతి

హోలోమియోపతి కోర్సు పోస్టుద్వారా చదివి, M D H Diploma పొందండి. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి. వివరములకు: Hind Homoeopathic College, (A PM), Sonepat (Haryana).

మద్రాస్ స్మాల్ కాజెస్ IVవ జడ్జికోర్టు
S. C. S. 5644/1967
వాది అనమాయావతి.
ప్రతివాది ఎస్ శేషగిరిరావు.
శ్రీ ఎస్ శేషగిరిరావు, డి టి ఎస్ స్క్వాడ్ (T. ఇ) దక్షిణరైల్వే, సెంట్రల్ స్టేషన్ మద్రాస్
ప్రోనోటులాలకు రు 544లు మరియు వాటిపై వడ్డీలు చెల్లించుటకు దావాలు చేయబడిన పై దావా 28-3-68 తేదీ ఉ॥ 10-30 గం॥లకు విచారణకై, వాయిదా వేయబడియున్నది. ఆ దినము ప్రతివాది కోర్టుకు హాజరుకానిచో, దావా ఎక్సుపార్టీగా విచారింపబడును. వి బలరామన్
వాదిలకరవు అడ్వకేటు, మద్రాసు

పోలీసు పోయినది

[illegible] ఇన్సురెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా [illegible] లిమిటెడ్ (ప్రకారం స్థాపించబడినది) ఉడిపి డివిజనలు ఆఫీసు [illegible] ఇండియా లైఫ్ అష్యూరెన్సు [illegible] ప్రకారం పాలసీ నెం. [illegible] 14209 8 నెంబరు [illegible] పోలీసు పోయినదనియు వాటిని ఎవరైనా తీసికొని ఒక నెలలోగా [illegible] దాఖలుకానిచో దావాకు [illegible] జారీ చేయబడును.
[illegible] తేది 28-3-68

టి టి డి కోఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్
తిరుపతి (U. 344)
పేలం అమ్మకం నోటీసు
తిరుపతి, టి.టి.డి. కోఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్ ఆవరణలో తేది 6-4-1968 ఉ. 10 గంటలకు ఖాళీ గోనెలు, మరియు టిన్నులు బహిరంగవేలములో విక్రయింపబడును.
సుమారు సంఖ్య
1. గోనెలు, అన్ని సైజులలో 3000 నెం.
2. ఖాళీ టిన్నులు 5000 నెం.
పి. సుబ్బన్న,
డిప్యూటీ రిజిస్ట్రార్—సెక్రటరీ.

ప్రెయినింగ్

నెలకు రు. 120నుండి రు.220 జీతములుగల టెలిఫోను ఆపరేటర్లుగను, టెలిగ్రఫిస్టులుగను, సిగ్నలర్సుగను, ఆస్సెంట్-స్టేషన్‌మాస్టర్లుగను P. U. C., H. S. C., S. S. L. C. & Matric Passed or Failed (Boys & Girls) కు శిక్షణ యివ్వబడును. రు. 1 ఎం ఒ. పంపిన ప్రాస్పెక్టస్&అప్లికేషన్ ఫారం అడ్మిషనుకు పంపబడును. Principal, B. T. & T. T. College, 1/2, Brodipet, Guntur-2(Regd, By Govt)

సినిమా థియేటరు అమ్మకము

మచిలీపట్నం— విజయలక్ష్మీటాకీసు 1956 కంపెనీల చట్టము వ్యవహారములోను మరియు మచిలీపట్నం విజయలక్ష్మీ టాకీస్ ప్రైవేటు లిమిటెడ్ (లిక్విడేషనులో నున్నది) వ్యవహారము విషయములోను
అధికార యుతమైన అమ్మకము
కంపెనీ ఫిటిషను నెంబరు 3/63 లోని కంపెనీ దరఖాస్తు 4/68 లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆఫ్ జుడికేచర్‌చే 9—2—68తేదీ యిచ్చిన వుత్తర్వుల మేరకు ఈ క్రిందినంతకు పదారులను సదరు కంపెనీ అసెట్ మచిలీపట్నంలోని విజయలక్ష్మీ టాకీస్ ప్రైవేటులిమిటెడ్ (లిక్విడేషనులోనున్నది) అనబడుకంపెనీయొక్క స్థిరచరాస్తులు అమ్మకపు వ్యవహారములో ఆఫీషియల్ లిక్విడేటరుకుమీజంట్లుగా నియమించి యున్నది. సింగిల్ యూనిట్‌గా సదరు ఆస్తులు కొన దలచిన వారినుంచి ఆహ్వాన 1968 ఏప్రిల్ 5 వ తేది సా. 4—30 గంటలవరకు వీఱంట్టచే కోరబడుచున్నవి. హైకోర్టుచే అనుమతింపబడిన అమ్మకపు షరతులు, నిబంధనలు మరియు కంపెనీ ఆస్తులయొక్క షెడ్యూల్సు ఈ క్రింది సంతకపుదారుని వద్ద లభ్యము కాగలవు
ఆస్తుల తనిఖీ 1968 మార్చి 30, 31 వ తేదీలలో ఉ. 11 గం. నుంచి సా. 5 గం. వరకు చేసుకొనవచ్చును.
(సం) ఐ. వి రెడ్డి
(సం) ఎ. ఏ. నాయుడు
లిక్విడేటర్స్ లు ది ఆఫిషియల్ లిక్విడేటర్.
723, నాంపల్లి స్టేషన్‌రోడ్, హైదరాబాద్ (ఆంధ్రప్రదేశ్)

జింఖానా రేసులు - 1968
గ్రాండ్ రేస్ కోర్సు వద్ద
29 మార్చి 1968 — శనివారం — 13 ఏప్రిల్ 1968
31 మార్చి 1968 — ఆదివారం — 14 ఏప్రిల్ 1968
7 ఏప్రిల్ 1968 — బుధవారం — 17 ఏప్రిల్ 1968
10 ఏప్రిల్ 1968 — ఆదివారం — 21 ఏప్రిల్ 1968
ప్రవేశపు రేట్లు (టాట్సు సర్టిఫికేట్ లేక సమా)
1వ ఆవరణ — అందరికి రు. 5/— ఒకటికి
2వ ఆవరణ — అందరికి రు. 3/— ఒకటికి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్‌వర్క్సు (ప్రాజెక్టు) డిపార్టుమెంటు
నాగార్జునసాగర్ ప్రాజెక్టు (కుడికాలువ)
టెండరు నోటీసు నెం. 1/67-68

ఈ దిగువ నుదహరించిన పనులకు 'LS" కాంట్రాక్టు ఫారములో విడివిడిగా సీలు చేసిన టెండర్లు సూపరింటెండింగు ఇంజనీయరు, నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిలు, లింగంగుంటట్ల, నర్సరావుపేట పోష్టు, గుంటూరుజిల్లా వారిచే రిజిస్టరుచేయబడిన కాంట్రాక్టర్లనుండి సదరు ఆఫీసులో 25—4—68 తేది సాయంకాలము 4—00గంటలవరకు తీసుకొనబడి అదే రోజున 4—30 వి. లకు తెరువబడును.

నెం.	పని పేరు	ధరావత్తు సొమ్ము	పనిపూర్తి చేయు కాలము	టెండరు షెడ్యూలు ఖరీదు
		రూ.		రూ. పై.
1.	అద్దంకి బ్రాంచి కాలువ త్రవ్వకము. మై 33—7—382 నుండి మై 34—5—52 వరకు.	11,100	6 నెలలు	20—60
2.	అద్దంకి బ్రాంచి కాలువ త్రవ్వకము. మై 34—5—52 నుండి మై 34—7—52 వరకు.	11,650	6 నెలలు	20—60
3.	అద్దంకి బ్రాంచి కాలువ త్రవ్వకము. మై 34—7—52 నుండి మై 35—5—382 వరకు.	7,650	6 నెలలు	20—60
4.	అద్దంకి బ్రాంచి కాలువ త్రవ్వకము. మై 35—5—382 నుండి మై 36—2—382 వరకు.	10,100	6 నెలలు	20—60

టెండరు షెడ్యూళ్ల కొరకు దరఖాస్తులు 17—4—68 తేదీ వరకు తీసుకొనబడును. టెండరు షెడ్యూళ్లు 17—4—68 తేదీ తరువాత నుండి సూపరింటెండింగు ఇంజనీయరు వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

పైన ఉదహరించిన ప్రకారము టెండరు షెడ్యూలు ఖరీదు స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో గాని, స్టేట్ బ్యాంక్‌ఆఫ్ హైదరాబాద్‌లోగాని నాగార్జునసాగర్ పే అండ్ అకౌంట్సు ఆఫీసరు, లింగంగుంట్ల వారిపేర డిమాండు డ్రాఫ్టు ద్వారా చెల్లించవలెను. సదరు డిమాండు డ్రాఫ్టును దరఖాస్తు ఫారములో జతపరిచి, సూపరింటెండింగు ఇంజనీయరువారి పర్సనలు అసిస్టెంటు గారికి పంపుకొనవలయును. టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు చెయ్యబడదు.

షరా:—నాగార్జునసాగర్ కాలువల చీఫ్‌ఇంజనీయరు వారి వద్ద రు. 50,000/—స్థిరధరావత్తు చెల్లించిన కాంట్రాక్టుదారుల పై నుదహరించిన ధరావత్తు సొమ్ములో 2/5 వంతు మాత్రమే చెల్లించవచ్చును.

(సం.) ఎ. వి రామానరాజు.
సూపరింటెండింగు ఇంజనీయరు,
నాగార్జునసాగర్ కెనాల్సు, లింగంగుంట్ల.

మన్ మోహన్ దాస్‌కు మళ్ళీ పోలీసుకస్టడీ
సుప్రీంకోర్టు న్యాయమూర్తిపై హత్యకు యత్నించేసిన వ్యక్తి

న్యూఢిల్లీ, మార్చి 23: మార్చి 13వ తేదీన సుప్రీంకోర్టులో న్యాయమూర్తి గ్రోవర్‌పై హత్యాప్రయత్నంచేసి అరెస్టు కాబడిన మన్‌మోహన్‌దాస్‌ను నేడు పోలీసులు న్యూఢిల్లీ మేజిస్ట్రేటుముందు హాజరుపర్చగా మరికొంత దర్యాప్తు జరుపుటానికి వీలుగా మేజిస్ట్రేటు అతడిని తిరిగి పోలీసు కస్టడీలోకి పంపారు.

ఈ కేసులో యింతవరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా, న్యాయమూర్తి శ్రీ గ్రోవర్, న్యాయమూర్తి శ్రీ వైద్యలింగంగార్లు యిచ్చిన వాగ్మూలాలలో సుమా 30పైగా వాగ్మూలాలను నమోదు చేశారు.

రబ్బరు స్టాంపులు

మీ అడ్రస్ రబ్బరు స్టాంపు రు. 2—50. బుక్‌పోస్టు, రిజిస్టర్డు, పగయిరాల 14స్టాంపుల సెట్ రు. 3—50. ఏజెంట్లు కావలెను. విజయ ప్రింటింగ్ ప్రెస్, గుంతకల్, ఎ.పి.

విజయనగరం మునిసిపాలిటీ
టెండరు నోటీసు
ROC. NO 3195/6 F 2

1968—69 సంవత్సరమునకు అనగా 1—4—68 నుండి 31—3—69 వరకు దిగువ తెలిపిన సరుకులను సప్లయిచేయుటకు సీల్డు టెండర్లు దిగువ సంతకందారునికి మునిసిపల్ ఆఫీసులో 5—4—68తేదీ సాయంత్రం 4 గం. వరకు తీసుకొనబడును. టెండర్లు ఆదేరోజు సా. 4—30 గంటలకు టెండరు దార్లు లేదా వారి అధికారము పొందిన ఏజంట్లు సమక్షమున తెరువబడును.

స్పెసిఫికేషనులు నిబంధనలతో టెండరు షెడ్యూళ్లు రు5/—లు (వాపసు చేయబడదు) చెల్లించి మునిసిపల్ ఆఫీసునుంచి పొందవచ్చును.

రావలసినవి: పశుగ్రాసపు సరుకులు, కన్సర్వెన్సీ సరుకులు, పెట్రోలు మరియు మోటారు నూనెలు, మరియు ఎక్విప్‌మెంటువగైరా.

(సం.) పి. రామానారాయన్,
మునిసిపల్ సెక్రటరీ.
విజయనగరం, తేది: 23—3—68

స్టూడెంటు సర్టిఫికేటు నియమకము

పూనాలోని ఆర్మ్‌డ్ పార్సెస్ వైద్యకళాశాలకు చెందిన నర్సింగ్ కళాశాలయందు నాలుగు సంవత్సరముల కోర్సులో చేరుటకు స్త్రీలనుండి హైకోర్టు దరఖాస్తులు కోరబడుచున్నవి. అనంతరము ఈ కోర్సు పూనా విశ్వవిద్యాలయం బి. ఎస్‌సి. (నర్సింగ్) డిగ్రీకోర్సు అవ్వనున్నది. అభ్యర్థిని (వ) 1968 నవంబరు 10వ తేదినాటికి 17 సంవత్సరములకు లోపుగాను, 29సంవత్సరములకు మించువయసు వుండరాదు. అవివాహితులు, విధాతులు వుచ్చుకొన్నవారు, లేక చట్టరీత్యావేరైనవారు లేక ఎటువంటి బాధలకుండలేని వితంతువులుగ అభ్యర్థినులు వుండవలయును. (బి) కనీసము హయ్యర్ సెకండరీ (సైన్సు) / ప్రీ—యూనివర్సిటీ (సైన్సు) / ప్రీ—డిగ్రీ (సైన్సు)/ఎస్. ఎస్‌సి లేక వాటికి సమానమైన పరీక్ష గుర్తింపబడిన విశ్వవిద్యాలయం లేక విద్యాసంస్థలలో ఉత్తీర్ణులై యుండవలెను.

గమనిక:—పైపరీక్షలకు హాజరుకానున్న అభ్యర్థినులుగూడ దరఖాస్తులు పంపవచ్చును. వారు ఇంటర్వ్యూకు, పెన్నుకు తాత్కాలికముగ పిలువబడుదురు. కాని వారి సెలక్షను సదరు పై తెలిపిన పరీక్షల ఉత్తీర్ణతపై నాధారపడియుండును. (సి) సంతృప్తికరమైన నడవడికను గురించిన యోగ్యతా పత్రము జతపర్చవలెను. (డి) అభ్యర్థినులు భారతీయులుగ లేక నేపాల్, సిక్కిం పౌరులుగ వుండవలెను. (ఇ) వైద్య రీత్యా యోగ్యత కలిగియుండవలెను.

ప్రాథమికముగా అర్హతగల అభ్యర్థినులను ప్రభుత్వ ఖర్చులపై వ్రాతపరీక్షకును మరియు సెలక్షన్‌బోర్డుచే యింటర్వ్యూ చేయబడుటకును పిలవెదరు. ఎస్. సి. సి సర్టిఫికేటు వున్నవారికిన్ని, గుర్తింపబడిన సంస్థ లేక ఆర్మీ యేషన్ పాఠశాల లేక కళాశాల ఆఫీసు లేదర్లుగ నుండినటువంటివారికిని, లేక తమ పాఠశాలలు సంస్థల తరపున ప్రాంతీయ లేక దేశవ్యాప్తమైన క్రీడలలో పాల్గొన్నవారికిని ప్రాధాన్యత చూపబడును.

పూనాలోని కాలేజి ఆఫ్ నర్సింగ్‌లో విజయవంతముగ డిగ్రీకోర్సు పూర్తిచేసి, ఆ పిమ్మట రాష్ట్ర గుర్తింపు లభించిన తర్వాత మిలిటరి నర్సింగ్ సర్వీస్‌లో కనీసము 5 సంవత్సరములు పనిచేయగలమని అభ్యర్థిని ఒక అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను. శిక్షణకాలములో అభ్యర్థినికి ఉచితముగ ఫర్నిష్ చేసిన వసతితోపాటు నెలకు రు. 30—5—45 వంతున స్టయిపెండ్ మంజూరు చేయబడును. ఇంకను ఉచిత మెస్ సౌకర్యంట్సు, మెస్సింగ్ అలవెన్సు, యూనిఫారమ్ అలవెన్సు, ఉచిత వైద్య సౌకర్యములు, ప్రయాణభత్యములు యివ్వబడును.

దరఖాస్తు ఫారములు ఉచితముగా అభ్యర్థనపై ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్ జనరల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్ (డిజి/ఎం ఎస్ ఎస్), డి. హెచ్. క్యూ., పోస్టు న్యూఢిల్లీ—11 వారినుంచి పొందవచ్చును. అభ్యర్థనలోపాటు అభ్యర్థినులు 23 × 10 సెం.మీ స్టాంపులు అంటించని స్వంత చిరునామా వ్రాసిన కవరును తప్పక జతపర్చి పంపవలెను.

పూర్తిచేసిన దరఖాస్తులు సర్టిఫికేట్ల నకలు కాపీలతోపాటు ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్ జనరల్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్ (డిజి/ఎం. ఎస్. ఎస్), డి. హెచ్. క్యూ పోస్టు న్యూఢిల్లీ—11 వారికి 1968 ఏప్రిల్ 20వ తేదిలోగా పంపవలయును.

davp—683(830 /67



అమెరికాలో "మాట్లాడులా చూడ్డానికి" అనువైన టెలిఫోన్‌ను కనుగొన్నారు. దానిమీద డ్రాయింగులు, చార్టులు డయాగ్రాంలు, సాటిగ్రాఫులు కూడా ప్రసారం చేయవచ్చు. దీని కెమెరాలెన్సును అవసరమైన విధంగా అమర్చుకోవచ్చు. ఈ రకం టెలిఫోన్‌మీద ఒక చార్టును ప్రసారం చేయడాన్ని ఈ చిత్రంలో చూడవచ్చు.

భారత్ ఊరగాయలకు బ్రిటన్‌లో విశేష ప్రాచుర్యం

న్యూఢిల్లీ, మార్చి 24: భారతీయ పూరగాయలు, చట్నీలు, అప్పడాలకు బ్రిటన్‌లో గిరాకీ, ప్రచారం గత ఏడాది విశేషంగా పెరిగాయి. 31 లక్షల రూపాయల విలువైన పూరగాయలు, చట్నీలను దిగుమతి చేసుకున్న బ్రిటన్ భారత్ అతి పెద్దవినియోగదారు అయింది. ఈ మొత్తం గత రెండు సంవత్సరాల దిగుమతికన్నా 50 శాతం ఎక్కువ.

బ్రిటన్ ఆరు లక్షల రూపాయల విలువైన అప్పడాలనుకూడా భారత్ నుంచి దిగుమతి చేసుకున్నది. అప్పడాల దిగుమతి విషయం ఆ తర్వాతి స్థానం ఆక్రమించే మలేసియాఅయితే లక్షల విలువైన అప్పడాలను దిగుమతి చేసుకున్నది.

భారత్ మొత్తం 54లక్షల రూపాయల విలువైన ఈ పదార్థాలను ఎగుమతి చేస్తున్నది. ఇందులో బ్రిటన్ చేసుకొని దిగుమతులు అమెరికాకన్నా నాలుగురెట్లు, జెడ్డాకన్న మూడురెట్లు ఎక్కువ.

సోవియెట్ యూనియన్ పోషక పైన తీపి పదార్థాలను దిగుమతి చేసుకుంటున్నది. దీన్నిలోనూ, సీలోనూ ఇష్టపడిన పప్పుగా కాయగూరలను రిచ్చా దిగుమతి చేసుకుంటున్నది. భారత్ 96 లక్షల రూపాయల విలువైన ఇలాంటి పదార్థాలను ఎగుమతి చేస్తున్నది. ఇందులో సోవియెట్ యూనియన్ దిగుమతులంపల్ల 5 లక్షల రూపాయలు విలువైన విదేశీమారకం లభిస్తున్నది. ఈ ఎగుమతుల దిగుమతి విషయంలోకూడా సైట్ దిద్దితీయస్థానం.

అమెరికా 5లక్షల రూపాయల విలువైన 'గ్వార్‌గమ్' దిగుమతి చేసుకుంటున్నది. నెదర్లాండ్ 9 లక్షల రూపాయలు, ఇటలీ 8 లక్షల రూపాయలు, ఫ్రాన్స్ 7 లక్షల రూపాయలు, బ్రిటన్ 5 లక్షల రూపాయలు విలువైన గ్వార్ గమ్ దిగుమతి చేసుకుంటున్నది.

భారతీయ బిస్కట్లు, వెన్నలేయ్యి నేపాల్‌లో విశేష ప్రచారం పొందాయి. 31 లక్షల రూపాయల విలువైన బిస్కట్లను, లక్ష రూపాయల విలువైన నెయ్యి, వెన్నలను నేపాల్ దిగుమతి చేసుకుంటున్నది.

బ్రిటన్ 12 లక్షల రూపాయల విలువైన 'కోకో ఉత్పత్తులను' భారత్ నుంచి దిగుమతి చేసుకుంటుంటే, సోవియెట్ యూనియన్‌లో ఇస్తాంబుల్ కాఫీ ప్రసిద్ధి పెరుగుతున్నది.

మొత్తంమీద దక్షిణాలలో పెట్టి దిగుమతులే. ఆహారపదార్థాలకు, కాటి రూపాయల విదేశీమారకం లభించింది. గత రెండేళ్లలో విదేశీ ఆదాయానికి ఇది రెండు రెట్లు.

సాంకేతిక విద్యారంగం పటిష్ఠపరుతకు చర్యలు

డాక్టర్ త్రిగుణసేన్ ప్రకటన: కొత్త సంస్థల స్థాపన అవసరం లేదని సూచన

న్యూఢిల్లీ, మార్చి 24

సాంకేతిక విద్యారంగాన్ని పటిష్టం చేయాలని, పున్న సంస్థలలో లభించిన అధ్యాపక సిబ్బందిని నియమించి, బోధనా ప్రమాణాలను మెరుగుపరచాలని, అంతేతప్ప ప్రస్తుతానికి కొత్త సంస్థలను నెలకొల్ప నవసరంలేదని కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన పేర్కొన్నారు.

నేడిక్కడ జరిగిన ఇంజనీరింగు అధ్యాపకుల మహా సభలో ప్రసంగిస్తూ, సంఖ్య బలాన్ని పెంచటం కంటే, ప్రమాణాలు పెంచడానికి కృషి చేయవలసిన చోటు చేరామని అయన చెప్పారు. పంచ వర్ష ప్రణాళికలలో నేర్పొన్న భవుతిక లక్ష్యాలను సాధించి, ఇంజనీర్లను, టెక్నీషియన్లను తగు శిక్షణ యివ్వకుండా విడిచి పెడితే సంతోషకరమైన విషయం కాదన్నారు.

సాంకేతిక విద్యా సంస్థలలో అధ్యాపకుల కొరత తీవ్రంగా వున్నదని కేంద్ర మంత్రి తెలిపారు.

విద్యార్థులకు తగిన శిక్షణ సౌకర్యాలు లేవని అందుచేత సమర్థులైన అధ్యాపకులను తగు సంఖ్యలో నియమించాలని అయన చెప్పారు.

ఇంజనీరింగు, సాంకేతిక విద్యా సంస్థలలో అధ్యాపకుల జీతభత్యాలను మెరుగు పరచడం అవసరమని అన్నారు.

జంట నగరాల్లో బ్యాంకు వుద్యోగుల పూరెగింపు

హైదరాబాదు, మార్చి 23: బ్యాంకు చట్టం సవరణ బిల్లును ఉపసంహరించమని కోరుతూ జంట నగరాలలోని బ్యాంకు వుద్యోగులంతా పిలిసి సామూహిక సర్టిఫికేట్లను శ్రీ మొరార్జి దేశాయికి పంపించారు.

వారు యూ నిజిస్ట్రీలో బ్యాంకులను జాతీయం చేయాలి అని కూడా కోరారు.

నిన్న బ్యాంకు వుద్యోగులంతా పెద్ద పూరెగింపు జరిపారు.

విశాఖలో ఉద్యోగిభార్య హత్య

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్టణం, మార్చి 24: భూ సర్వేదీన ఆఫీసర్‌దారులలో ఒకరైన శ్రీ అడాల్ఫస్ భార్య శ్రీమతి అడాల్ఫస్‌ను నిన్న ఎవరో గొంతుకోసి, హత్యచేసారు. పోలీసులు ప్రాథమిక దర్యాప్తు జరిపారు. శవ పరీక్ష జరిగిన అనంతరం, అంత్యక్రియలు జరిపారు.

హంతకులను ఆచూకీతీయడంకోసం పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. సూర్యనారాయణ అభ్యర్థనపై 'టాస్' 'పాలెన్' అనే రెండు పోలీసు కుక్కలను యిక్కడికి అధికారులు పంపారు.

తంతోజు ఉదయంపరకు పోలీసులు ఎవరినీ అరెస్టు చేయలేదు.

నిన్న తన భార్యను హత్యచేసిన తహసీల్దారు అడాల్ఫస్ పోలీసు కస్టడీలో వున్నారు. శ్రీమతి అడాల్ఫస్ మూతికి గుడ్డకట్టబడి పడకమీద పరుండి వున్నది. తమె భవుతిక దేహాలకి పోస్టుమార్టం జరిగింది. తర్వాత శవాన్ని అంత్యక్రియలకు అప్పగించారు.

పైకిలిష్టు మృతి

గుంటూరులో ప్రమాదం

గుంటూరు, మార్చి 23: నిన్న మధ్యాహ్నం శ్రీనివాసమహాల్ సమీపాన ఒక సీటీబస్సు ఎదురుగా సైకిలుమీద వస్తున్న ఒక వ్యక్తి ఢీకొన్న ఫలితంగా, అతడు మరణించాడు.

పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ జోసెఫ్, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ అబ్దుల్ రషీద్ దర్యాప్తు జరుపుతున్నారు.

పూరీ శంకరులకు హైదరాబాద్‌లో ఘన స్వాగతం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 4—పూరీ జగద్గురు శ్రీ శంకరాచార్యులవారికి యిక్కడ వేలాదిమంది నాంపల్లి స్టేషన్‌లో నేడు ఘనమైన స్వాగతం చెప్పారు.

శ్రీ శంకరాచార్యులు టుక్కుడ ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో వారంరోజులపాటు జరిగే జ్ఞానాత్మక ఫిలాసఫీ సమ్మేళనంలో పాల్గొనే నిమిత్త పూనా నుండి బాదు ఎక్స్‌ప్రెస్‌లో వచ్చారు.

స్వాములవారిని అభ్యుదయసంఘంవారు ఘనంగా ఆహ్వానించడంలో ముందున్నారు. అభ్యుదయసంఘ అధ్యక్షులు శ్రీ పన్నాలాల్‌పిట్టి, శ్రీ బాబు దేవనాయక్, పండిట్ నరేందర్‌జీ, బి.కిషన్‌లాల్, బి. ఏ. రాజా మున్నగువారు స్వాగతం చెప్పిన వారిలో వున్నారు.

పూరీ శంకరులను బ్రహ్మాండమైన పూలదండలతో తీసుకుని వెళ్లారు.

పూలులేని కారులో స్వామివారిని నగర ప్రముఖులు పూలదండలతోగుండా పూలగుంపుచేసినప్పుడు వేలాది ప్రజలు వారికి స్వాగతం యిచ్చారు. గులాబీ పూలు అక్కడక్కడ జల్లారు.

ఎగ్జిబిషన్ మైదానంలో బ్రహ్మాండమైన బహిరంగసభలో ఆయన ఉపన్యసించారు. నేడు ఆయన విలేఖరుల గోష్ఠిలో ప్రసంగించిన తర్వాత నాగపూర్‌కు వెళ్లారు.

—:o:—

వియత్నాంపై శాంతి చర్చలు

అవకాశాలు అంతగా లేనట్లు స్విస్ వర్గాల వెల్లడి

బెర్న్, స్విట్జర్లాండ్, మార్చి 24: చర్చలు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు కమ్యూనిస్టులు ఎలుపారు. చెబుతున్నప్పటికీ, వియత్నాంపై అత్యవసరభావిలో శాంతి చర్చలు జరిగే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని స్విస్ వర్గాలవారు నిన్న ఇక్కడ అన్నారు.

అమెరికా గనుక బాంబింగ్ నిలిపివేసినట్లయితే సంప్రదింపులకు తమ ప్రభుత్వం సిద్ధమేనని ఉత్తర వియత్నాం రాయబారి శ్రీ పైవాన్‌టో మొన్న పునరుద్ఘాటించారు.

మున్సిపాల్టీల అధ్వాన్నస్థితి

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వ సహాయానికి ఆశించవద్దని అన్నారు. అలాగే జనతిథిమా సంస్థపైన కూడా ఎక్కువగా ఆధారపడిపోవద్దని ముఖ్యమంత్రి సలహా ఇచ్చారు.

ఇంతేకాకుండా కనీసం రెండు మూడు సంవత్సరాలవరకు పురపాలక సంఘాలలో కొత్త ఉద్యోగులను నియమించవద్దని ఆయన అన్నారు.

తమతమ పురపాలక సంఘాలపైన, వ్యవహరాలను సమర్థవంతంగా నిర్వర్తించడానికి వలసిన అధికారం అధ్యక్షునకు రాగలిగిన ఒక నూతన విధానాన్ని పురపాలక సంఘాధ్యక్షుల రూపొందించుకోడం అవసరమని, తాము భావిస్తున్నామని వారు అన్నారు.

అంటే, వారు కేవలం అలంకార ప్రాయులుగాను లేకపోతే మితిమించిన అధికారాన్నిపొందే వారుగాను తయారుకారాదని తమ అభిప్రాయంఅని ఆయన వివరించారు.

పురపాలకసంఘాలు శక్తివంతంగానడవడానికి ఇధికారు లు ఎవరికి వుండాలి అన్న విషయంలో వీటికి మాటికి విధానాలు మార్చుకోవటం వాటికి చట్టరూపాన్ని కలిగించడానికి ప్రభుత్వం పదేపదే చట్టాలు మారుస్తూ పోవడం అమోఘ యోగ్యం కాదనీ, అందువలన విమర్శలు ఎక్కువవుతున్నాయని, శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

పురపాలకసంఘాల సమస్యలను చర్చించి, పరిష్కరిస్తూ వుండడానికి పురపాలక సంఘాధ్యక్షులు తరచుగా సమావేశంఅవుతూ వుండటం అవసరమనీ, అభిప్రాయం అయన వ్యక్తం చేశారు.

ప్రారంభంలో, రాష్ట్రమంత్రి అధ్యక్షుడు శ్రీ ముప్పనరామారావు పురపాలక సంఘాలు ఆర్థికంగా పటిష్టంగా లేవని తెలుపుతూ సమర్థవంతంగా పనిచేయడానికి అవసరమైన సూచనలు కొన్నిచేశారు.

'బీహారు మంత్రివర్గంలో ఐక్య సంఘటన పార్టీలు చేరాలి'

విధాన నిర్ణయ ఉపసంఘం విజ్ఞప్తి: జనసంఘ్, కమ్యూనిస్టుల సమ్మతి

పాటా, మార్చి 24 బిహార్ అయిక్య సంఘటనలో విధాననిర్ణయ ఉపసంఘం నిన్న సమావేశమై, ఫిలాసఫీశాస్త్రి మంత్రివర్గాన్ని బలపరచడమేగాక, సాధ్యమైనంత త్వరలో మంత్రివర్గంలో చేరాలని అయిక్య సంఘటనలోగల అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేసింది.

ఇది నిజమైన ఐక్య సంఘటన ప్రభుత్వంగా వుండాలంటే, అయిక్య సంఘటనలోని పార్టీలు పరిపాలనా బాధ్యతలనుకూడా పంచుకోవాలని ఈ సమావేశం అభిప్రాయపడింది.

మంత్రి వర్గంలో చేరరాదని తమ అళిల భారతపార్టీలు నిర్ణయించినప్పట్టికి ఎస్.ఎస్.పి. పి., ఎస్. పి. లు మంత్రివర్గంలోచేరే విషయమై యింకా నిర్ణయాలు తీసు నలేదు. సోషలిస్టులో ప్రత్యేక పరిస్థితి ఏర్పడివలదున ఈ విషయాన్ని పునరాలోచించగలరని తెలుస్తున్నది.

కొంతకాలం గడచిన తర్వాత నైనప్పటికి తాము మంత్రివర్గంలో చేరగలమని మిత్రవాద కమ్యూనిస్టులు తెలిపారు. మంత్రివర్గాన్ని విస్తృత ప్రాతిపదికపై నిర్మించేందుకు ఐక్య సంఘటనలోని అన్ని పక్షాలు చేరాలని తన పార్టీ అభిప్రాయ పడుతున్నట్లు చెప్పారు.

మంత్రివర్గంలో చేరవచ్చునని జనసంఘానికి, తన కేంద్ర కమిటీ అనుమతించింది. నిన్నటి సమావేశానికిముఖ్యమంత్రి శ్రీ శాస్త్రి, మాజీకాంగ్రెసు నాయకుడు శ్రీ దీప్‌నారాయణసింహా ప్రభృతులు హాజరైనారు.

రేపేశాసనసభ సమావేశం

బిహారు శాసనసభ ఈ నెల 26 వ తేదిన సమావేశమవుతున్నదని నేడు ఆ కార్యక్రమ ప్రకటన వెలువడింది.

బీహారు మంత్రివర్గం నిన్న సమావేశై శాసనసభను 26వ సమావేశపరచ వలసిందిగ గవర్నర్‌కు సలహాయిచ్చింది.

వెనుకబడిన తరగతుల సంక్షేమంపట్ల శ్రద్ధ

శాసనసభలో పలువురు సభ్యుల విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 24: నిన్నటి సమావేశాలపై కే రాయింపులను గురించి నిన్న శాసనసభలో చర్చ జరిగింది.

ఈ చర్చలో శ్రీ రామచంద్రగౌడ్ (కాంగ్రెసు) మాట్లాడుతూ మునిసిపాలిటీ ఆర్థిక వనరులను పటిష్టం చేయాలని కోరారు. మునిసిపాలిటీలు విధించే అడ్వర్టైజుమెంట్ బోర్డుల పన్నును ఆదాయం పెంపుదలకు పెంచాలని జీవిత భీమా సంస్థ, తదితర సంస్థలనుంచి మునిసిపాలిటీలకు ఉదారంగా ఋణాలు లభించేటట్లు చూడడం అవసరమని చెప్పారు.

శ్రీ పి. వెంకటేశ్ (డి. ఎస్.) మాట్లాడుతూ, ఖర్చులో పొదుపరితనం కోసం బ్లాకులను పెద్ద యూనిట్లుగా కలపాలని సూచించారు.

మంచి నీటి పథకాలను త్వరగా అమలు పరచాలని అనంతపురం జిల్లా ధర్మవరం పట్టణానికి ఇరాంటి పథకం సిద్ధంగా వున్నప్పటికీ పని ఇంతవరకు ప్రారంభించలేదని తెలిపారు.

శ్రీ వి. సి. కేశవరావు (కాంగ్రెసు), వెనుకబడిన తరగతులపట్ల ప్రభుత్వం శ్రద్ధ చూపటం లేదని అన్నారు.

శ్రీ కుడి పూడి ప్రభాకరరావు (సి. డి. పి.) మాట్లాడుతూవెనుకబడిన తరగతుల సంక్షేమ కార్యక్రమాలు ఇంతవరకు సాధించిన ఫలితాలపై సమాచారం సేకరించవలసిన, లోపాలు సవరించే చర్యలు సిఫారసు చేయడానికి ఒక సంఘాన్ని వేయాలని సూచించారు.

శ్రీ కె. అప్పుడుపోర (క

భూటాన్‌కు విరివిగా భారత్ సహాయం

ఉప ప్రధాని మొరార్జీ హామీ

పరిహద్దు రోడ్ల సంస్థ నిర్మించిన పారో విమానాశ్రయానికి ప్రారంభోత్సవం

నాగ్‌టక్, మార్చి 23:

భారతదేశం, భూటాన్‌కు వీలైనంత ఎక్కువగా సహాయం చేస్తూనే ఉంటుందని ఉప ప్రధానమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు హామీ ఇచ్చారు.

భారత్ సహకారంతో భూటాన్ త్వరలో స్వయంసమృద్ధిని సాధించగలదనీ, భూటానీలు అన్నిరంగాలలోనూ పురోభివృద్ధి చెందగలరనీ, ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు.

శ్రీ దేశాయ్ ఈ మధ్యాహ్నం విమానంలో భూటాన్ వచ్చారు. భూటాన్ రాజధాని థింపూ పట్టణానికి ఇరవై మైళ్ళ పశ్చిమాగ్నేయ పారోవద్ద ఆయనకు అధికార లాంఛనాలతో ఘనమైన స్వాగతం లభించింది. భారత విమాన బల సేనాని ఎయిర్ మార్షల్ అర్జున్‌సింగ్ ఆయనవెంట ఉన్నారు.

భూటాన్‌రాజు ఆంగరక్షకదళం శ్రీ దేశాయికి గౌరవాభివందనం సమర్పించింది. సైనిక బ్యాండువారు భారత, భూటాన్ జాతీయ గీతాలను ఆలాపించారు.

లాంఛనప్రాయంగా పరిచయాలు చేయడం ముగిసిన తరువాత శ్రీ దేశాయ్ పారవిమానయాన పతాకాన్ని ఆవిష్కరించి, పారో విమానాశ్రయానికి ప్రారంభోత్సవం జరిపారు. భూటాన్ ప్రభుత్వ అభ్యర్థనపై, కమ్యూనికేషన్స్ అభివృద్ధి కార్యక్రమంలో అంతర్భాగంగా, పరిహద్దురోడ్ల నిర్మాణసంస్థ ఇటీవల ఈ విమానాశ్రయాన్ని నిర్మించింది.

శ్రీ దేశాయ్ ఈ సందర్భంలో ప్రసంగిస్తూ, భారతీయ సాంకేతిక నిపుణుల కృషిని భూటానీలు మెచ్చుకుంటున్నందుకు తాము ఆనందిస్తున్నా మన్నారు. భారత—భూటాన్ దేశాల సంబంధాలు ప్రాచీనమైనవేకాక, సుస్థిరమైనవనీ ఆయన అన్నారు. 1965 లో దురాక్రమణ జరిగినప్పుడు భూటాన్ భారత్‌కు అండగా నిలిచిన విషయాన్ని శ్రీ దేశాయ్ ప్రస్తావించారు భూటాన్‌లో ప్రప్రథమంగా నిర్మించబడిన ఈ విమానాశ్రయానికి ప్రారంభోత్సవం జరపడానికి తాము ఆనందిస్తున్నా మన్నారు

అంతకు మునుపు ప్రధానకార్యదర్శి మాట్లాడుతూ, మొదటిసారిగా భూటాన్ సందర్శిస్తున్న శ్రీ దేశాయ్‌కి స్వాగతం చెప్పడానికి తాము ఎంతో ఆనందిస్తున్నా మన్నారు. తమ అభివృద్ధి కార్యక్రమాలకు భారత్ చేస్తున్న సహాయాన్ని భూటానీలు మెచ్చుకుంటున్నారనీ, ఈ సహాయం ఇలా కొనసాగడమేకాక, ఇతోధికం కాగలదని వారు ఆశిస్తున్నారనీ ఆయన తెల్పారు. విమానాశ్రయం నిర్మించడంవంటి అతికష్టమైన లక్ష్యం, సమర్థవంతమైన కృషి మూలంగా నెరవేరిం దన్నారు.

పారవిమానయాన పతాకం ఎగురవేయగానే, పసుపు, ఎరుపు రంగు దుస్తులు ధరించిన భూటానీ నర్తకులు మేళతాళాలతో నృత్యం చేశారు. భారత విమాన బలానికి చెందిన ఒక హెలికాప్టర్, అక్కడ చేరిన జనసమూహంపై పుష్పవర్షం కురిపించింది.

నాగార్జున కొండమీద పురావస్తు శాఖవారి అతిథిగృహానికి ఈనెల 16 న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవంచేశారు. జనసంబంధ శాఖామంత్రి కొండా లక్ష్మణ్‌బాపూజీ ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్థిక క్లిష్ట స్థితి

హైదరాబాద్, మార్చి 23— ఉస్మానియా విశ్వవిద్యాలయం ప్రస్తుతం ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక క్లిష్ట స్థితినుండి బయటపడడానికై నిధులను విడుదల చేయవలసిందిగా కోరటానికై ప్రభుత్వం వద్దకు ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలని విశ్వవిద్యాలయం సెనెట్ నేడు నిర్ణయించింది.

నేడు జరిపిన సెనెట్ సమావేశంలో ప్రభుత్వం నిధులను విడుదల చేయనందుకు ఆందోళన వెలిబుచ్చుతూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు. విశ్వవిద్యాలయం ఎదుర్కొంటున్న ఆర్థిక క్లిష్ట స్థితివలన మామూలు కార్యకలాపాలకే అవరోధం కలుగుతున్నదని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

విశ్వవిద్యాలయం ఇప్పుడు 105 లక్షల రూపాయల లోటు కలిగి వున్నది.

ప్రభుత్వంవద్దకు పంపే ప్రతినిధి వర్గానికి సిండికేట్ సభ్యుడు, శాసన సభ్యుడు అయిన శ్రీ టి. ఎస్. మూర్తి నాయకత్వం వహిస్తారు.

ప్రస్తుతం సంవత్సరానికి బడ్జెటును తీస్ శ్రీ ఎస్. వి. సుబ్బారావు ప్రతిపాదించారు. బడ్జెటులో ఈ సంవత్సరానికి ఆదాయం 162.85 లక్షలుగానూ, ఖర్చు 195 లక్షలుగానూ పేర్కొన్నారు.

—:o:—

విశాఖలో ఏటా 4 నౌకల తయారీ

కేంద్ర మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 22: విశాఖపట్టణంలోని హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రం ఈ సంవత్సరంలో మూడు నౌకలను నిర్మించి విడుదల చేసింది. 1968—69 నుండి ఏటా నాలుగు నౌకలు తయారు చేయబడేందుకు తీవ్ర కృషి జరుగుతోందని కేంద్ర నౌకా వాణిజ్యం, రవాణాశాఖ మంత్రి డాక్టర్ వి.కె.ఆర్.వి. రావు నిన్న పార్లమెంటు సంప్రతింపుల సంఘం సమావేశంలోచెప్పారు.

పెద్ద రేవులకు సంబంధించి సమగ్రమైన శాసనాన్ని, పెద్ద రేవుల పరిశీలక సంఘం వివేదిక అందిన త్వాత పార్లమెంటులో ప్రవేశ పెడతామని, ప్రస్తుతం ఈ సంఘం పెద్ద రేవుల సమస్యలను పరిశీలిస్తున్నదని మంత్రి తెలిపారు.

గ్రామీణ ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధి కార్యక్రమం పట్ల తమ మంత్రిత్వ శాఖ శ్రద్ధతో వున్నదని, గ్రామీణ రహదారుల అభివృద్ధి, సమగ్ర పరిశీలనకు ఒక సంఘాన్ని నియమించామని సంఘం నివేదిక త్వరలో అందగలదని శ్రీ రావు తెలిపారు.

పాక్‌కు మిరేజ్ ఫైటర్ బాంబర్లు

రావల్పిండి, మార్చి 23—ఫ్రాన్స్‌నుండి కొనుగోలు చేయబోతున్న 50 సూపర్ సానిక్ మిరేజ్ ఫైటర్ బాంబర్ విమానాలలో మొదటి జట్టును పాకిస్తాన్ నేడు ఒక ప్రదర్శనలో ప్రదర్శించింది.

పాకిస్తాన్ వైమానిక దళ ప్రధానాధికారి ఎయిర్ మార్షల్ నూర్‌ఖాన్ నే డిచ్చట జరిగిన విమాన విన్యాసాలలో ఒక మిరేజ్ ఫైటర్‌కు నడుపుతూ విన్యాసాలకు నాయకత్వం వహించారు.

సాయుధ బలాలకు పాక్ రక్షణ మంత్రి ఆఫ్జల్ రెహమాన్‌ఖాన్ ఒక సందేశం పంపుతూ భారత్ వైఖరి ప్రచండ శాంతికి భంగకరంగా వున్నదనీ అందుచేత పాకిస్తాన్ సన్నద్ధంగా వుండాలనీ పేర్కొన్నారు.

—:o:—

మాజీమంత్రిపై హత్యానేరం

పాండిచ్చేరి, మార్చి 23 — పాండిచ్చేరిలో ఇదివరకు హోంమంత్రిగా పనిచేసిన ఎం కె వీరభద్రన్ ఒడయర్‌పై పోలీసులు హత్యానేరం మోపారు.

నేడు ఫస్టుక్లాస్ మేజిస్ట్రేటు మూడు మాజీ మంత్రులపై చార్జిషీటు దాఖలు చేశారు. మేజిస్ట్రేటు కేసును ఏప్రిల్ తొమ్మిదికి వాయిదా వేశారు.

డిసెంబరు 20 న తేదీన జీవరత్నం ఒడయార్ తనవద్ద పనిచేసే పుట్టస్వామిని చేరి కొట్టి చంపాడని నేరారోపణ చేయబడింది.

సద్గురు సంగీతసభ సంగీత పోటీలు

విజయవాడ, మార్చి 23: స్థానిక సద్గురు సంగీతసభ ఆధ్వర్యాన ఉగాదిరోజు సాయంత్రం కైకలూరు వాసుమంతరావు గ్రంథాలయంలో గ్రామీణుల మధ్య ఎ. ఆర్. రాజలక్ష్మి వెల్లూరు లక్ష్మీధరాల సంగీతపోటీలు జరిగింది. శ్రీ మధుసూదన్ ఆర్. రెంటాలపాలెం విజేతలు, శ్రీ నాగేశ్వర్ టి. ఎస్. అందిలయ్యర్ మృదంగం వాయించారు.

ఉపాధ్యాయులు పాఠశాలల్లో బోధనా భాషగా తెలుగును

విద్యామంత్రి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23: రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో 1969 జూన్ నుండి అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో తెలుగులో విద్యాబోధన జరుపబడు తుందని విద్యా మంత్రి శ్రీ టి. వి. రాఘవులు నేడు శాసన సభలో తెలియ జేశారు.

శ్రీ తులాబంధుల నాగేశ్వరరావు అడిగిన ప్రశ్నకు సమాధానంగా 1971 నుండి క్రమేపీ గ్రాడ్యుయేట్ తరగతులలో కూడా మాతృభాషలోనే విద్యాబోధన జరుపాయాలు చేయబడతాయని శ్రీ రాఘవులు అన్నారు.

వరంగల్, మత్వాడ ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులలో వర్గతత్వం క్రమశిక్షణా రాహిత్యం ఏర్పడిన సంగతి ప్రభుత్వ దృష్టికి వచ్చిందని విద్యాశాఖ డైరెక్టరు పరిస్థితిని చక్కబెట్టడానికి కావలసిన చర్యలు తీసుకుంటున్నారని డా: టి. ఎస్. మూర్తికి శ్రీ రాఘవులు చెప్పారు.

గత 5 సంవత్సరాలుగా పాఠశాలల్లో హెచ్. ఎస్. సి. ఫలితాలు ఏమీ బాగా లేవనీ మంత్రి అన్నారు. నెల్లూరు ప్రభుత్వ కళాశాలలో ప్రిన్సిపాల్ అక్రమ పరిపాలన గూర్చి కమ్యూనిస్టు నాయకుడు శ్రీ స్వర్ణ వేమయ్య చేసిన విజ్ఞప్తిపై విచారణ జరిపించామని దర్యాప్తు నివేదిక ప్రభుత్వ పరిశీలనలో వున్నదని విద్యా మంత్రి అన్నారు.

—:o:—

భారత్, యుగోస్లావ్ యు ఏ ఆర్. ల సహకారం

న్యూఢిల్లీ, మార్చి 23—భారత్, యుగోస్లావియా, యునైటెడ్ అరబ్ రిపబ్లిక్ దేశాల మధ్య త్రైపాక్షిక ఆర్థిక సహకారం పథకం ఇప్పుడు పురోగతిలో వున్నది.

యుగోస్లావియా బృందానికి సమితి వాణిజ్య మహాసభలో నాయకత్వం వహిస్తున్న ఆ దేశపు ఆర్థిక వ్యవహారాల మంత్రి నేడు కేంద్ర పారిశ్రామిక అభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్‌ను కలుసుకుని చర్చలు జరిపారు.

నెల్లూరు జిలా పాలనలో చెంచురామానాయుడి జోక్యం

శాసనసభలో కాంగ్రెసు సభ్యుడు ఆనం సంజీవరెడ్డి విమర్శ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23— నెల్లూరు జిల్లా పరిపాలనా వ్యవహారాలలో పురపాలక శాఖా మంత్రి శ్రీ నల్లమోతు చెంచురామానాయుడు అనుచిత జోక్యం కలుగజేసుకుంటున్నారని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి నేడు రాష్ట్ర శాసన సభలో ఆరోపించారు.

మంత్రి ముఖ్యంగా నెల్లూరు పురపాలక సంఘ వ్యవహారాలలో అధిక జోక్యం కలుగజేసుకుంటున్నారనీ, పురోగులను వేరే ప్రాంతాలకు బదిలీ చేస్తున్నారనీ శ్రీ సంజీవరెడ్డి ఫిర్యాదు చేశారు.

నీటి పారుదల, పంచాయతీరాజ్య, పురపాలక శాఖ డిమాండులపై జరిగిన చర్చలో పాల్గొంటూ నెల్లూరు పురపాలక సంఘ పనులలో మార్పు అవకతవకలు జరిగినప్పటికీ వాటిని పర్యవేక్షించడం పట్టణ పాలనాధికారులు లేదా మంత్రి వారు చేయవలసిన పని అన్నారు.

పురపాలక సంఘ భవనానికి ఆధిలో 1.5 లక్షల రూపాయలు అంచనాలు వేస్తే, మార్చి నాటికి ఆరులక్షల రూపాయలు అయినదనీ ఆ మొత్తాన్ని తరువాత లక్షల రూపాయలు పెంచుతూనే, ఆ భవన నిర్మాణానికి తాడే శంకుస్థాపనచేసి దానికి తమ పేరు పెట్టించుకొన్నారనీ సభ్యుడు అన్నారు.

నెల్లూరు జిల్లాలోని పట్టణ తాలూకాలకు లాభం కలుగజేసే సామాజిక ప్రాజెక్టు నిర్మాణాన్ని ఇంతవరకు చేపట్టనందుకు ప్రభుత్వాన్ని ఆయన విమర్శించారు. కావలి— బసవపూరు కాలువ త్రవ్వకం విషయంలో కనీసం చాలా మందకొడిగా జరుగుతున్నదని ఆయన అన్నారు.

శ్రీ పి. దర్శిరెడ్డి (కాంగ్రెస్) పోలంపాడు ప్రాజెక్టు అభివృద్ధి సంతృప్తికరంగా లేదన్నారు.

శ్రీ జి. శివయ్య (కాంగ్రెస్) గోదావరి బ్యారేజి త్వరగా కట్టాలని కోరారు. ప్రజల సహకారం బాగా లభించాలని తెల్పారు. అలాగే ఏలేరు పథకంకూడా చేపట్టాలన్నారు.

శ్రీ కరిజయ నరసింహరాజు (కాంగ్రెస్) గోదావరిడెల్టాలో ఆనకట్ట కాలవల మరమ్మత్తులకు ఇప్పుడు కేటాయించిన డబ్బు చాలదనీ ఇంకా హెచ్చు మొత్తాన్ని కేటాయించాలనీ కోరారు.

శ్రీ తులాబంధుల నాగేశ్వరరావు (కాంగ్రెస్) వెనుకబడిన జాతులను గృహవసతినీ, ఉపకార వేతనాలకు ప్రత్యేక సౌకర్యాలు చేయాలనీ కోరారు.

శ్రీ కె. బుచ్చిరాయుడు (ఎస్.ఎస్.పి.) పంచాయతీసమితుల ఆధ్వర్యంనుంచి విద్యా వ్యవహారాలను తొలగించాలని కోరారు.

శ్రీ కె. రామిరెడ్డి (కాంగ్రెస్) బంజరు భూములు పంచిపెట్టబడిన హరిజన ప్రజలకు పట్టాలు సత్వరం ఇవ్వమని కోరారు.

శ్రీ సి.హెచ్. మల్లిఖార్జునరావు (కాంగ్రెస్), ఏజెన్సీ ప్రాంతమును అభివృద్ధి చేయడంకన్న, ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఒక బృహత్తర ప్రణాళిక తయారు చేయాలని కోరారు. "పోడు" వ్యవసాయానికి తగిన సహాయం చేయమని అడిగారు. రోడ్ల అభివృద్ధికొరకు హైవేస్‌శాఖ కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

శ్రీ [illegible] (కాంగ్రెస్) [illegible] గాల బ్యాడంలో సీనియారిటీ పాటించడం లేదన్నారు. తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని పెంచనే రద్దు చేయమన్నారు. దానిని పర్యవేక్షించేటట్టుగా ఏజెన్సీకి [illegible] అన్నారు. ఆ ప్రాంతపు నిర్మాణంలో అనేక లోపాలు ఉంటున్నవని ఇందుకు బాధ్యులు ఎవరని అడిగారు.

శ్రీ కె. నాగన్న (కాంగ్రెస్), హరిజన హాస్టలుకు బోర్డింగ్ గ్రాంటులు పెంచమన్నారు. మంచినీటి బావుల త్రవ్వకానికి 750 రూపాయలు హెచ్చున ఇవ్వగా దానిలో త్రవ్వినవే కొన్ని బావులలో నీరు పడలేదనీ వాటిని ప్రభుత్వం బాగుచేయించాలని అడిగారు.

శ్రీ బిమ్మ జగన్నాథం (డి.ఎస్.) భూమి ఇస్తు పనులుచేయడంలో ప్రభుత్వం దిగజారిన నీడస్థితికి చేళ్ళకూడా దిగజారదని అన్నారు.

శ్రీ జి.వి. చంద్రశేఖరరెడ్డి (కాంగ్రెస్) సమితిస్థాయి లో అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి జిల్లా అధికారులు తరచుగా వెళ్లి సమీక్షించడం లేదని ఫిర్యాదుచేశారు. రోడ్లను హైవేస్ శాఖవారే నిర్మాణంచేసి నిర్వహించడమా లేక రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం కేటాయింపు ఎక్కువ చేయడమా జరగాలని ఆయన అన్నారు.

శ్రీ సుల్తాన్‌సలాముద్దీన్ జంటనగరాలలో వార్డుల విభజనలో అవకతవకలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారు.

అంతటితో సభ సాయంత్రం మూడున్నర గంటలకు వాయిదాపడింది.

—:o:—

సికింద్రాబాద్ బొంబాయి ఎక్స్‌ప్రెస్

వేసవిలో ఎయిర్ కండిషన్ సౌకర్యం

బొంబాయి, మార్చి 23: బొంబాయి—సికింద్రాబాద్‌మధ్య నడిచే ఎక్స్‌ప్రెస్‌రైళ్లలో ఏప్రిల్ ఒకటినుండి జూన్ 30వరకు వారానికి రెండు రోజులపాటు ఎయిర్ కండిషన్ సౌకర్యం ఏర్పాటు చేస్తారని మధ్యరైల్వే నేడు ప్రకటించింది.

బొంబాయి నుండి సికింద్రాబాద్ వచ్చే ఎక్స్‌ప్రెస్‌లో మంగళ, శుక్రవారాలు, సికింద్రాబాద్‌నుండి బొంబాయి వెళ్లే ఎక్స్‌ప్రెస్‌లో బుధవారం శనివారాలలోనూ ఈ ఎయిర్ కండిషన్ పెట్టెలు తగిలిస్తారు.

శ్రీకాకుళంలో శాంతిరక్షణ

ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాద్, మార్చి 23: శ్రీకాకుళం జిల్లా ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులకు భూస్వాములకు మధ్యగల భూమితగాదాలను పరిష్కారం చేయడానికి ఆ ప్రాంతంలో శాంతిభద్రతలు కాపాడి పరిస్థితిని మామూలు స్థితికి తీసుకుని రావడానికి అవసరమైన అన్ని చర్యలు రాష్ట్రప్రభుత్వం తీసుకుంటుందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్న శాసనసభలో ప్రకటించారు.

శ్రీ జోజి, శ్రీ ఎస్. ప్రతాపరుద్రరాజు అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు సమాధానం చెబుతూ ఏజెన్సీ ప్రాంతంలో లోపలగా ఉన్న గ్రామాలకు రోడ్లు వేయడానికి అంచనాలు తయారు చేయమని జిల్లాపరిషత్ ఇంజనీర్‌ను కోరడమైనదని ముఖ్యమంత్రి అన్నారు. మొండెంఖల్లునుండి నీలకంటపురం వరకు, నీలకంట పురం నుండి సీతంపేట వరకు రోడ్లు వేయడానికి శీఘ్రమైన చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. పిఠాపుట్టంనుండి దేవుబాయివరకుగల ఆంధ్రవిశాఖ రోడ్డుకు సరమ్మత్తుచేయడానికికూడా చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.

చిన్న తరహా నీటిపారుదల పథకాలకు బడ్జెట్‌లో 6 కోట్లు

రాష్ట్ర ప్రభుత్వానికి అంచనాల సంఘం సిఫార్సు

హైదరాబాదు, మార్చి 23:

చిన్న తరహా నీటిపారుదల పథకాలకై రాష్ట్రబడ్జెటులో కనీసం ఆరు కోట్ల రూపాయలు కేటాయించాలనీ, మరో నాలుగు కోట్ల రూపాయలమేరకు సహాయంచేయవలసిందిగా కేంద్రానికి నచ్చచెప్పాలనీ అంచనాల సంఘం నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది.

ఉభయ శాసనసభలకు అంచనాల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి, తమ సంఘ నివేదికను సమర్పించారు.

నిరంతరం క్షామంతో పీడింపబడుతున్న అనంతపూరుజిల్లా వంటి ప్రాంతాలకు మాట్టి గూరుపాళ్ళు సహాయం అందజేయాలనీ, అనంతపూరుజిల్లా సహాయానికై ఒక ప్రయోగాత్మక పథకాన్ని అమలు చేయాలనీ కేంద్రానికి రాష్ట్రప్రభుత్వం నచ్చచెప్పాలనిగూడా అంచనాల సంఘం సిఫార్సు చేసింది.

దేశశ్రేయస్సుదృష్ట్యా డెల్టాప్రాంతంలో డ్రైనేజి పథకాలు చేపట్టాలని కేంద్రాన్ని కోరాలనీ, మిత్రాసంఘం సిఫార్సు చేసిన బృహత్పథకానికై ప్రత్యేక నిధులు కేటాయించాలని గూడా కేంద్రాన్ని కోరాలని అంచనాల సంఘం సిఫార్సు చేసింది.

చెరువుగర్భంలో వ్యవసాయంవలన చెరువులకు గండ్లుపడే ప్రమాద మున్నందున దానిని అనుమతించరాదనిగూడా అంచనాలసంఘం సిఫార్సు చేసింది.

బావుల త్రవ్వకానికై బుణాలు మంజూరు చేస్తున్నట్లుగానే, పట్టాదారులు సమిష్టిగా గాని, వ్యక్తిగతంగాగాని చెరువులు, గుంటలు త్రవ్వుకొనటానికి బుణాలు యివ్వాలి. శ్రీకాకుళంజిల్లాలో భారీయెత్తున బావులు త్రవ్వడానికై బుణాలు మంజూరు చేయాలి. హెచ్చు మొత్తాలు ఖర్చుఅయ్యే సాంకేతిక పనులకు సమిషన్‌ద్వారా కాంట్రాక్టుయిచ్చే పద్ధతికి స్వస్తిచెప్పాలనిగూడా అంచనాల సంఘం సిఫార్సు చేసింది.

మద్రాసు - ఢిల్లీ జనతాకు ప్రమాదం

ఒక వ్యక్తికి గాయాలు

నాగపూర్, మార్చి 23—ఇక్కడకు సుమారు 170 కిలో మీటర్ల దూరంలో సెంట్రల్ రైల్వేలోని అమరా స్టేషన్‌వద్ద, నిన్న రాత్రి 9—30 గంటలకు మద్రాసు—ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ రాంగాకు ఒక సూచన తరగని పెట్టె పట్టాలు తప్పినట్లు నేడు ఇక్కడ అధికారులిద్దా తెలిసింది.

ఈ ప్రమాదంలో గాయపడిన ఒక వ్యక్తిని అమరా ఆస్పత్రిలో చేర్చారు.

ఈ ప్రమాదం సంభవించినప్పటికీ సరాసరి రైలుబండ్ల రాకపోకలకు అంతరాయం కలుగలేదు. జనతా ఎక్స్‌ప్రెస్ బండి రెండు గంటలు ఆలస్యంగా తిరిగి ప్రయాణం కొనసాగించింది.

—:o:—

అంక్టాడ్‌ను సఫలం చేయటానికి కృషి

న్యూఢిల్లీ, మార్చి 23—సమితి రెండవ వాణిజ్య మహాసభ విఫలం కాకుండా చక్కదిద్దాలనే భావంతో సోషలిస్టు దేశాల ప్రతినిధులైన మంత్రులు నేడు సభ అధ్యక్షుడు శ్రీ దినేష్ సింగ్‌తో చర్చలు జరిపారు.

ఎస్. ఎమ్. భాదరీ గారు ఏలూరులో 31.3.68 ఆదివారం రాత్రి 8 గంటల వరకు రోగులను కలుసుకొంటారు.

రక్తపోటు (మూత్రరోగము) భయంకరమైన బాధను పోగొట్టుకొనుటకు ఆఖరి ప్రయత్నము సంప్రదించండి.

భాదరీగారి వంశపారంపర్యంగా ఈ రోగమును పోగొట్టుటలో నిపుణత పొందియున్నారు. కొద్దిరోజులలో మీ మందుల్ల నిజమును పొంది మీరు సంపూర్ణ ఆరోగ్యవంతులగుదురు.

హెడ్ ఆఫీసు: యాకుత్‌పురా, హైదరాబాద్—23.

యస్. యస్. షాహా, పనేజరు, పంతులుపాలెం లాడ్జింగ్, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా.

రోగులను కలుసుకొను [illegible]

ఆదివారంతో మీ ఉ. 9 గం. నుండి మ. 1 గం. వరకు, సా. 4 గం. నుండి రా. 7 గం.

తిరుమల — తిరుపతి దేవస్థానములు, తిరుపతి

టెండరు నోటీసు

R. O. C. No. Adv. 19/SE/68 తేది 16-3-'68

శ్రీ శ్రీశ్రీ వేంకటేశ్వర స్వామివారి తిరుమల, తిరుపతి దేవస్థానముల స్పెషల్ ఆఫీసర్ వారిచే నిలువేసిన టెండర్లు రిజిస్టర్డు కంట్రాక్టర్ల వద్దనుండి కోరబడుచున్నవి. ఈ టెండర్లను సూపరింటెండింగ్ ఇంజనీర్, తిరుమల, తిరుపతి దేవస్థానములు, తిరుపతి వారికి తేదీ 3-4-1968 సాయి 3-00 గంటల లేక అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను. టెండర్లు అందుకొనుటకు నిర్ణయింపబడిన అఖరు తేదీకి ముందుగా ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్ లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాయందు టెండరు ఫీజు చెల్లించబడునట్లు చలానా రాబట్టుకొని, టెండరు డాక్యుమెంట్లు సూపరింటెండింగ్ ఇంజనీరు, తిరుమల, తిరుపతి దేవస్థానములు, తిరుపతివారినుండి అభిమాన నివేదియు లేదినను పంపదైనను పొందవచ్చును. టెండరు అంగీకరించు అధికారి ఏ టెండరునుగాని లేక అన్నిటెండర్లనుగాని యే కారణము చేతనైనను నిరాకరించు అధికారము కలిగియున్నారు.

వరుస నెం.	పని పేరు	పని విలువ	ధరావతు సొమ్ము	పూరం యొక్క అగ్రిమెంటు	పని పూర్తి చేయవలసిన కాలము	టెండరు ఆహ్వానించు నెలలు
1.	2.	3.	4.	5.	6.	7
1.	T. R. నెం. 266 తిరుమల శంకుమిట్టలోని రుమట్టు మువందు వారేయునట్లు ఆర్. సి. సి. రిజర్వాయరు కట్టుట.	రు. 92,550	రు. 2,315	ఎస్.ఎస్.	12 నెలలు	10
2	T. R. నెం. 267 తిరుపతిలో పి.డబ్ల్యు.డి స్టోర్సు నందు గల పనికిరాని సామగ్రి విక్రయించుట	12,600	315	...	12 రోజులు	2
3	T. R. నెం. 268 తిరుపతిలో ఎస్. వి. ప్రాథమిక పాఠశాల నిర్మాణము (నిల్వపని)	2,34,000	5,850	ఎస్.ఎస్.	15 నెలలు	10
4	T. R. నెం. 269 తిరుపతి ఎస్. వి. డబ్ల్యు. కాలేజీవద్ద 3 హాస్టల్ నిర్మించుట (నిల్వపని)	58,300	1,4[illegible]0	ఎస్.ఎస్.	4 నెలలు	10
5.	T. R నెం. 270 తిరుమల వారాజున పని ప్రాంతములో 12 పనిముట్టు కాటేజి నిర్మించుట	20,000	500	ఎస్.ఎస్.	6 నెలలు	10
6.	T. R. నెం. 271 తిరుమల ఎ. టి. సి. ప్రాంతములో 46 వ నెంబరు కాటేజి నిర్మించుట	20,000	500	ఎస్.ఎస్.	6 నెలలు	10
7	T. R. నెం. 272 తిరుచానూరులో రోడ్లకు కంకర ఆస్ఫాల్ట్ మరియు కాంక్రీటు వేయుట. (నిల్వపని)	38,000	950	ఎస్.ఎస్.	6 నెలలు	10

టి. టి. డి. తిరుపతి, 18-3-68

(సం) ఎస్. చంద్రరాజు, పోస్ట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

సుప్రసిద్ధమైన ప్లేయర్స్ వారి నాణ్యతకోసం తీసుకోండి



నేవీ బ్లూ

ప్లేయర్స్ ప్లీస్

40 పైసలకు 10

మద్యనిషేధం అమలు చేయలేని రాష్ట్రప్రభుత్వాలు వైదొలగాలి

అస్పృశ్యతా నిర్మూలనసభ తీర్మానం: ప్రభుత్వ భూ సంస్కరణవిధానంపై బ్రహ్మయ్య విమర్శ

("స్వకీయ విలేఖరి")

విశాఖపట్నం, మార్చి 19: మద్య నిషేధాన్ని కట్టు దిట్టంగా అమలు చేయలేని రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారంనుంచి వెంటనే వైదొలగాలని బుధవ అస్పృశ్యతా నిర్మూలన మహాసభ తీర్మానించింది.

మహాత్మాగాంధి శత జయంత్యుత్సవాల సందర్భంగా మొన్న ఇక్కడ జరిగిన యీ సభకు శాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు.

ఈ సభను రెవిన్యూ మంత్రి శ్రీ వి.బి. రాజు ప్రారంభిస్తూ, నేడు దేశంలో వర్గ అభిమానాలు బాగా పెరిగాయనీ, స్వాతంత్ర్యోద్యమములోని జాతీయ దృక్పథం, ఆర్థిక సాంఘిక అక్కర్యలు విస్మరించ బడినవని అన్నారు నేడు సంఘంలో "గిరిజనులు, హరిజనులవంటి" గారినివేరు చేసేఒకవిధమైన వభావం వున్నదని శ్రీ రాజు అంటూ, హరిజనులు యీ పాటికి సమాజంలో తమస్థానాన్ని పటిష్టం చేసికొని ఉండవలసిందని అన్నారు.

శ్రీ బ్రహ్మయ్య అధ్యక్షోపన్యాసం యిస్తూ కొన్ని సందర్భాలలో తప్పితే ప్రభుత్వ భూ సంస్కరణల విధానం అసలు సంస్కరణ అన్నదానికే విరుద్ధంగా ఉన్నదన్నారు. భూ సంస్కరణలను వేరు దృక్పథంతో పరిశీలించాలంటూ, హరిజనులకు తగినంత భూమి అభించేటట్లు యీ సంస్కరణలకు సంబంధించి తిరిగి చట్టాన్ని చేయాలని సూచించారు భూములు ఉన్న అరణ్యాలలోను, అడవులను చేయడంలో విఫలమైన చోట్లను భూములను హరిజనులకు యివ్వాలనిఅన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ కె. ఆర్. శ్రీనివాస అయ్యంగార్ మాట్లాడుతూ, మాతృత్వం, పితృత్వం అంటే శ్రీభ్రాతృత్వంకూడా అని, సమగ్ర సమాజాన్నే దృష్టిలో అవలోకించాలని అన్నారు. సంఘంలో నగరం మందు అస్పృశ్యులు, నగం మంది స్పృశ్యులు అన్న భేదభావం ఉండరాదని ఆయన కోరారని, ఈ లక్ష్యసాధనకే ఆయన కృషి చేశారన్నారు అన్నారు.

శ్రీ వేమూల కూర్మయ్య ప్రభృతులు కూడా మాట్లాడారు.

ఈ సభలో యీ క్రింది తీర్మానాలు అయ్యి, మద్యపాన నిషేధం ప్రారంభ దశలో అనుబడిన తరగతుల వారికి ఎంతో మేలు కలిగిస్తుందని క్రమంగాయీ విధానాన్ని సరిగాఅమలు చేయకపోవడంతో దాని పవిత్ర లక్ష్యం దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుందని, అస్పృశ్యతా నిర్మూలనకు యింతవరకు తీసుకున్న చర్యలు చాలవు. మరింత గట్టి చర్యలు తీసుకోవాలి. అస్పృశ్యతా నిర్మూలన ప్రారంభమై ఇరవై సంవత్సరాలు అయిన తర్వాత కూడ గ్రామాలలో రహదారులను, మంచి నీటి వసతులు వంటి సౌకర్యాలను వినియోగించు కొనడంలో హరిజనులకు అభ్యంతరాలు కలుగ జేస్తున్నవారు ఉన్నారు హరిజనులకు ఆత్మ గౌరవం, ఆత్మ విశ్వాసం కలిగే విద్య విధానాన్ని ఏర్పాటు చేయాలి గ్రామాలలో హరిజనులను వేరుగా చూసే విధానానికి స్వస్తి చెప్పి, మల్కానీ సంఘం సిఫార్సులను అమలు చేయాలి.

పొట్టి శ్రీరాముల జయంతికి ప్రత్యేక తపాలాబిళ్ళ

జయంత్యుత్సవ సభలో భగత్‌సింగ్ సేవాదళ్ తీర్మానం

విజయవాడ, మార్చి 18—

వచ్చే సంవత్సరం శ్రీ పొట్టి శ్రీరాములు జయంతినాటికి ఆయన బొమ్మతో ప్రత్యేక తపాలా బిళ్లలు కేంద్రప్రభుత్వం జారీ చేసేటట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి చేయాలని, శ్రీ పొట్టి శ్రీరాములు జయంతి దినం సెలవు దినంగా ఆంధ్రప్రభుత్వం ప్రకటించాలని కోరుతూ ఇక్కడ భగత్ సింగ్ సేవాదళం ఆధ్వర్యాన సేవాదళ కార్యాలయంలో జరిగిన శ్రీ పొట్టి శ్రీరాముల 67 వ జయంతి సభలో తీర్మానించారు.

సభకు అధ్యక్షత వహించిన సేవాదళ అధ్యక్షులు శ్రీ మూకల రామారావు ప్రసంగిస్తూ, ఆంధ్రరాష్ట్రంకోసం ఆత్మత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు పుట్టిన రోజు సెలవు దినంగా ఇంతవరకు ఆంధ్ర ప్రభుత్వం పరిగణించక పోవటం శోచనీయం అని ఆయన జీవిత విశేషాలు వివరించారు.

శ్రీయుతులు దావాల రాజారావు, కూనపటి పిచ్చిరాజు, ఎం. ప్రాన్సిస్, ఎస్. కొండురావు, ఉప్పులూరి సత్యనారాయణ, తోట దుర్గారావు, బూరుగుండ్ల సత్యనారాయణ, కొలిశెట్టి హనుమయ్య, దళపాయి సుబ్బరామయ్య ప్రసంగించారు.

శ్రీ ఎం. ఎ. దాసు వందన సమర్పణ చేశారు.

ప్రారంభంలో శ్రీ పొట్టి శ్రీరాములు చిత్ర పటానికి పుష్పమాలలు సమర్పించి, శ్రీ నిమ్మగడ్డ వెంకట సుబ్బారావు వేదోక్తంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. శ్రీ అప్పారావు వీరమల్లయ్య పిల్లలకు పండ్లు, మిఠాయి పంచిపెట్టారు.

———:o:———

హరేరామ భక్త సమాజం

రాజమండ్రి, మార్చి 20 : కోరుకొండ (రాజమండ్రి తాలూకా) శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కల్యాణ మహోత్సవ సందర్భంలో ఆ గ్రామంలోని హరేరామ భజన భక్త సమాజము వారు యీ నెల 11వ తేదీ నుంచి 16వ తేదీ వరకూ— నిత్యమూ ఉదయం సహస్రనామ పూజలు, రోజుకు 60 మందికి అన్నదానమూ జరిపారు. సాయంత్రమప్పుడు సర్వశ్రీ సీతారామ యతీంద్రులు— జొన్నలగడ్డ వెంకట సుబ్బారావు, దశిక సూర్య ప్రకాశరావు, ఎన్. వి. యస్. నరసింహాచారి, శ్రీమతి పిడపర్తి దుర్గాంబ ప్రభృతులు ఆధ్యాత్మిక ప్రసంగాలు నిర్వహించారు. సమాజము కార్యకర్తలు డాక్టర్ ఎ. వి. రమణాచార్యులు, కార్యదర్శి శ్రీ కపిలవాయి సుబ్బారావు గారు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.

(స్వ. వి)

సూర్యాపేటలో ఈ నెల 10 వ తేదీన త్యాగరాజ ఉత్సవాలకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ప్రారంభోత్సవం చేసినప్పటి దృశ్యం.

"ప్రజల సంక్షేమం కోసమే కళ"

విజయవాడ సన్మానసభలో "పద్మశ్రీ" రామారావు

అభిభాషణ

విజయవాడ, మార్చి 23 : "కళ, కళ కోసమే కాదు. అది ప్రజలకోసం, దేశంకోసం ఉపయోగపడాలి. అంతేకాదు. సమాజం అభివృద్ధికి తోడ్పడాలి. అప్పుడే దానికి తగిన విలువ ఉంటుంది" అని ప్రముఖ తెలుగు చలనచిత్ర నటుడు "పద్మశ్రీ" ఎన్.టి. రామారావు నేటి సాయంకాలం ఇక్కడ స్థానిక న్యాయవాదుల సంఘంవారు ఏర్పాటుచేసిన సభలో చెప్పారు.

భారతప్రభుత్వంవారు శ్రీ రామారావుకు "పద్మశ్రీ" బిరుదాన్ని ఇచ్చిన సందర్భంగా ఆయనను సన్మానించడానికి ఈ సభను ఏర్పాటు చేశారు. శ్రీ రామారావుకు సంఘం అధ్యక్షుడు శ్రీ బొప్పన కుటుంబరావు స్వాగతం చెప్పి సభ్యులందరికీ పరిచయం చేశారు. సభకు శ్రీ కుటుంబరావు అధ్యక్షతవహించి శ్రీ రామారావు దేశభక్తి కొనియాడదగినదని అన్నారు.

తనకు జరిగిన సన్మానానికి శ్రీ రామారావు కృతజ్ఞత తెలుపుతూ తాను విజయవాడలో మనిషి అయ్యానని, ఆ తర్వాత మద్రాసు వెళ్లి చలనచిత్ర నటుడుకావడం జరిగిందని అన్నారు.

"మీ అందరి ఆశీర్వాదబలంతో నేను సమాజానికి ఏదైనా సేవ చేయగలుగుతున్నాను. నాకు సమాజం ఇంత గౌరవం అభిమానించడంలేదు అందుకు ఖ్యాతి మీ అందరికీ చెందుతుంది. ఒకప్పుడు నటులంటే చాలా చిన్నచూపు చూసేవారు. ఈనాడు ఆ పరిస్థితి మారిపోయింది. ప్రజలు, ప్రభుత్వం కళాకారులకు కూడా సమాజంలో అందరికీ ఇస్తున్న గౌరవాన్ని ఇస్తున్నారు. ప్రభుత్వం చేస్తున్న సత్కారాలవల్ల ఈ విషయం సువిదితమవుతోంది. మీ అందరూ ఆశీర్వదించినట్లుగా అద్యతనభావిలో తెలుగు చలనచిత్ర రంగములో నేను "డబుల్ సెంచరీ" కొట్టి తీరుతాను" అని శ్రీ రామారావు తన ప్రసంగాన్ని ముగించారు.

శ్రీ హరనాథ్ వందనసమర్పణ చేశారు.

శ్రీకాకుళం ఏజెన్సీ సమస్యలు

"ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు ఏరియాస్ లాండ్ ట్రాన్స్‌ఫర్‌రెగ్యులేషన్ 1959 (సకారము ఏజన్సీ ప్రాంతములలో (శ్రీకాకుళం, విశాఖపట్టణం, ఉభయ గోదావరిజిల్లాల ఏజన్సీ ప్రాంతములలో) గిరిజనుల వద్దనుండీ, బయళ్ళలోని ప్రజలు (స్కైయిన్స్ పీపుల్స్) స్థిరాస్థులను కొనుటకు, తాకట్టుకు తీసుకొనుటకు, కవుళుకు తీసుకొనుటకు వీలులేదు.

ఈ చట్టమే కొన్ని మార్పులు లేకుండా మద్రాసు రాష్ట్రంలో "ఏజన్సీ ట్రాక్ట్స్ ఇంటరెస్ట్స్, అండ్ లాండ్ ట్రాన్స్‌ఫర్ 1917 (1అన్ 1917)"గా వ్యవహరింపబడేది.

ఈ చట్టములు అమలుకు సంబంధించే ప్రస్తుతము శ్రీకాకుళములో జరుగుతూన్న గిరిజన అత్యాచారములు ఆధారపడి వున్నవి.

భద్రగిరి, ఎల్‌విస్‌పేట, మొండెనకల్లు, లేదిడి—తదితర ఏజన్సీ ప్రాంతములన్నీ కురుపాం జమీందారులోనివి. ఎస్టేటులు రద్దు అయినాక—ఈ ఏజన్సీ ప్రాంతములన్నీ ప్రభుత్వమునకు సంక్రమించినవి. సంపూర్తిగా జమీందారు హక్కులు ఈ ఏజన్సీ ప్రాంతములలో నైదొలగినవి.

1959 ఏజన్సీ చట్టము సక్రమంగా అమలు ప్రభుత్వము చేయక పోవటము వల్లనే ఇప్పుడు శ్రీకాకుళం గిరిజన ప్రాంతములలో అల్లరులు చెలరేగినవి.

బయలు నుండి ప్రజలు బయలుదేరి పందల సంవత్సరముల నుండీ గిరిజనులు అనుభవిస్తూన్న భూములను చట్టము నిబంధనలనూ అతిక్రమించుకుని అక్రమించుకున్నారు. పంటలు అనుభవిస్తున్నారు.

జమీందారులు, ముఠాదారుల కాలములో అనుభవించే హక్కులు గిరిజనులకు పూర్తిగా పోయాయి.

ఈ విధముగా సంక్రమించిన దరిద్రమునకు తోడు షావుకారులు అప్పులు యిచ్చి గిరిజనులను పీల్చిపిప్పి చేశారు. దీనికి తోడు కురుపాం ఏజన్సీ భాగములో యూస్, కుష్ఠు వ్యాధులు వాల ప్రభలి వున్నాయి. ఇప్పుడు శ్రీకాకుళం ఏజన్సీ ప్రాంతములో బయలు రైతుకు 100 ఎకరములుంటే గిరిజనుడికి 1 ఎకరముంది. చాలా చిన్న రైతు అనుకునే— బయలు లోంచి వెళ్ళి భూములు స్వాధీనము చేసుకున్న రైతుకు 80 ఎకరాలు ఉన్నాయి.

అడవులు పంపకము ప్రభుత్వము మొదలు పెట్టినప్పటి నుంచి "పోడు వ్యవసాయము" అటవీశాఖవారు నిషేధించారు. పోడు వ్యవసాయమంటే—ఈ సంవత్సరం అడవిలో కానీ, కొండమీదకానీ తనకు శక్తి వున్నంత వరకు చెట్లను కొట్టివేసి—ఈ కొట్టిన చెట్లు ఎండగానే దానికి మంటపెట్టి విత్తనంవేసి వానలు కురవటం మొదలు పెట్టగానే గిరిజనులు పంటలు కోసుకునేవారు. మళ్ళీ సంవత్సరము మరో చోట ఈ పద్ధతే అవలంభించేవారు. ఈ విధానము ప్రభుత్వము నిషేధించింది. ఇంకా షావుకారులు అప్పులు ఇచ్చి, వారి పంటలను కొనుక్కుని— (కనీసపు ధరలకు) వ్యాపారము చేస్తూనే వున్నారు.

ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు ప్రభుత్వము పెట్టిన పెట్టుబడి చాలా స్వల్పమవుట వల్లనూ— గిరిజనులకు ఎక్కువలాభం కలిగించకలిగింది అనిచెప్పటకు వీలు లేదు.

ఈ పరిస్థితులలో — ఈ వాతావరణంలో కమ్యూనిస్టులు ఈ ప్రాంతాలలో ప్రవేశించారు. 1963 నుంచి కమ్యూనిస్టులు గిరిజన సంఘాలు, మళ్లీ వీట్లో యువజన సంఘాలు ప్రారంభించారు. శ్రీకాకుళం ప్రాంతంలో 80 వేలు గిరిజనులున్నారు. వీరితో వెట్టి చేయించే భూస్వాములు "ఆకలి, ఆకలి పంటలు" ఈ నినాదాలు యువకులంకి నేర్పారు.

"ఈ భూములన్నీ మీవి, ఈ భూస్వాములు మీ నెత్తురు కూడు తింటున్నారు.

"ప్రభుత్వము లేదు— మీ గిరిజన జనాభాసంతతి నిర్మూలించి బయళ్ల సంచివచ్చి ఇక్కడ పంటలు మీ కష్టంతో పండించి మీకు పాలు ఇవ్వకుండ కనీసపు కూలీ ఇచ్చి ధనవంతులవుతున్నారు." అనే ఉపదేశముతో గిరిజనులలో అసంతృప్తి బీజాలు చల్లారు.

నారు వేసేటప్పుడు, పంటలు కోసేటప్పుడు గిరిజన వ్యవసాయ కూలీలకు అదివరకు ఇచ్చే కూలీలకన్న మూడింతలు అదనంగా గిరిజన కూలీలకు నేర్పారు.

ఏజన్సీ ప్రాంతములలో పండిన పంటలు— బయటికి పోకుండ ఏజన్సీ సంతలకి వెళ్లి గిరిజనులు అటకాయించటం మొదలుపెట్టారు.

గిరిజన సభలు జరుపటం—బకపరిపాటిగా మారింది. గిరిజనులు ఎర్రజండాలు పట్టుకుని— నినాదాలు చేస్తూ ఒక ఉద్యమ కార్యకర్తలుగా తయారయ్యారు.

అయితే 1963 సంవత్సరము నుండి జరుగుచున్న ఈ విప్లవ మార్గములను ప్రభుత్వం గుర్తించలేకపోయింది. అవి చేశారు, ఇవి చేశారు అనే నేరాలు బయలులోంచి వెళ్లిన రైతులు ఆలోచించటం— కాలం జరిగిపోతూంది.

ఈ లోపల కమ్యూనిస్టులు రెండు ముఠాలు అవటం— అందులో మార్క్సిస్టు కమ్యూనిస్టులు గిరిజనులలో ప్రతిభ సంపాదించడం జరిగింది. ఈ సిద్ధాంతాలను ప్రచారం చేస్తూన్న మహారథులూ, అతిరథులూ ఈ ప్రాంతాలకు రావటం— ఈ ప్రాంతాలలో పర్యటించటం గిరిజనులను 'గిరిజన సామ్రాజ్యము'ను స్థాపించుటకు ప్రోత్సహిస్తూ, జిల్లా సంఘాలూ— తాలూకా సంఘాలు స్థాపించటం జరిగింది.

శ్రీకాకుళం జిల్లాలో ఏజన్సీ ప్రాంతములకు విశాఖ జిల్లాలో వలె ఆఫీసర్లు కానీ, విలాస యాత్రికులు కాని పర్యటించటం జరగలేదు— జరిగే అవకాశములూ లేవు.

ఇదికాక—అటు ఒరిస్సాకీ, ఇటు మధ్య ప్రదేశమునకూ, ఇటు విశాఖజిల్లాకూ— ఏజన్సీ ప్రాంతములకు (ఈ ప్రాంతములలో అతివాద కమ్యూనిస్టు నాయకులకు) చాలా దగ్గర మార్గములు వున్నాయి.

అన్యమూ పుణ్యమూ ఎరుగని వో వేపున ఆర్థిక పీడితులూ, ఇంకో వేపున "గిరిజన సామ్రాజ్యము స్థాపించు కొండి" అనే నినాద పీడితులూ అయినారు.

భద్రగిరి సమీపిలో లేదిడి గ్రామమునకు వెళ్ళి చూస్తే హృదయమున్న మానవుడికి వారి జీవితము కడుపు తరిగిపోస్తుంది. పెద్దలూ, పిన్నలూ "యూస్"వల్ల శరీరంలో సగము భాగమునకు పైగా చర్మముండదు. నెత్తురు వుండు. గుడిపెల ముందర ఇప్ప పువ్వులు ఎండవేసి వుంటాయి. పువ్వులు ఎండాక బట్టీపెట్టి సారాతీస్తారు. జీలుగు చెట్లు కల్లు తీస్తారు. ఈ రెండు రకపు మద్య పానములోనూ విటమిన్సు వుంటాయి.

బయళ్లలో ప్రజల కన్నా గిరిజనులకు భావోద్రేకము ఎక్కువ. విలాసాలూ, స్పృత్వాలూ ఎక్కువ. ఒకరిని మోసం చేయటం తక్కువ.

కొన్ని వందల తరాలు— "పోడు వ్యవసాయము" అనుభవించి— తిండికి తోటు లేకుండా జీవితాలు గడిపారు. ఆ రోజులలో బయలు ప్రజలు— మన్యపు జ్వరములవల్లా, "బ్లెడ్‌వాటరు ఫీవరు"వల్లా— ఈ ప్రాంతమునకువెళ్ళి—గిరిజనుల సిరిసంపద అనుభవించటమునకు వీలుండేదికాదు.

ఇప్పుడు మన్యపు జ్వరములు తగ్గాయి. సుందులు వచ్చాయి. గిరిజనుల భోజనం అంతా బయలు ప్రజలకు హస్తగతమైంది.

ఆకలిబాధవల్ల ఏ మనిషైనా—ఏ పనికైనా సిద్ధ పడతాడు. ఈ సిద్ధమునకు— అతివాద కమ్యూనిస్టులు ఈ రోజున— శ్రీకాకుళం గిరిజనులను తయారు చేశారు.

ఈ ప్రాంతములో—సౌభాగ్యమును సంపాదించుకున్న బైళ్ళ ప్రజలకు—ప్రభుత్వములో పలుకుబడివుంది. అధికారులు ఇంత వరకూ వారి అడుగు మడుగులలో గడుపుతూన్నారు. అధికారులు ప్రభుత్వమునకు ఈ విషయాలు తెలిసినా—వారు ఖాతరు చేయలేరు.

గత ఆరు నెలలనుంచి—అతివాద గిరిజన కమ్యూనిస్టులు రెచ్చి పోయారు. ఈ బదు ఆరు నెలలనుంచీ—జిల్లా అధికారులు ఏమి చెప్పినా ప్రభుత్వము గమనించలేదు.

ఈ లోపున ఆరు పోలీసు స్టేషనులు లడిగిలే—రెండు పోలీసు స్టేషనులు ప్రభుత్వము మంజూరు చేశారు. ఇదివరకు లోలో కాకిరెట్టవంటిది. బల ప్రదర్శనలో బయలు ప్రజలూ, పోలీసులు ఏర్పడితే పరిస్థితిని ఎదుర్కొన్న కొద్దీ— గిరిజనులు రెచ్చిపోతారు. ఈ మధ్యను—భద్రగిరి సమితిలో పర్యటించిన అధికారి ఈ క్రింది ఉదంతము చెప్పారు:

"నేను పర్యటిస్తానని ఎలా తెలిసిందో కాని, నేను ఆ ప్రాంతమునకు వెళ్లేటప్పటికి ఒక్క గిరిజనుడు అయిపులేదు. అధికారులు వస్తున్నారనగానే— ప్రభుత్వ వైర్‌లెస్ యంత్రాంగమున్న ఎక్కువ నిపుణతతో గిరిజన సమూహమునకు బాకా వూది తెలియచేస్తాడు. బాకా నినాదము వినగానే— మరో గిరిజనుడు బాకావూదుతాడు. మైళ్ళు,మైళ్ళు ఇలా పర్వతానం తెలియచేస్తారు. గిరిజనులు లేళ్ళలాగ నడుస్తారు.— కొండదారులలో ఎగిరి పోతారు.

ఇది ఇప్పటి పరిస్థితి. ఇది గిరిజన విప్లవము. అటు ఒరిస్సాకూ, ఇటు మధ్యప్రదేశ్‌కూ కూడా— శ్రీకాకుళం గిరిజన ప్రాంతాలనుంచి దారులున్నాయి.

అధికారులు విప్లవమును అణచి వేయటమునకు సిబ్బందిని ఏర్పాటు చేశారని తెలియగానే— ఒరిస్సా నుంచి తుపాకులను తుపాకులతో ఎదురుకొనటమునకు తుపాకుల రవాణా మొదలు పెట్టింది.

విశాఖ జిల్లాలో చింతపల్లిలో మొదలు పెట్టిన— అల్లూరి సీతారామరాజ జపితారిని అణిచివేసేందుకు పోలీసు— జిల్లా అధికారులు చాలక— మిలటరీతో ప్రత్యేక అధికారి టి. జి. రూథర్‌ఫర్డుతో— ఆ రోజులలో కొన్నిలక్షల వ్యయంతో— పరిష్కరించవలసి వచ్చింది.

అందువల్ల మొదట ఇప్పటి పరిస్థితులలో గిరిజనులను అదుపులోకి తెచ్చి బయలు ప్రజలు అక్రమించుకున్న భూములను సర్వేచేయించి— గిరిజనులకు పట్టాలిస్తే తప్ప— గిరిజన సామ్రాజ్య స్థాపనకు ప్రయత్నములు తప్పవు.

1. ప్రస్తుతము గిరిజనుల తిరుగుబాటు ప్రయత్నాలను పటిష్టంగా ఎదుర్కొనాలి.

2. ఏజన్సీ ప్రాంతములో సర్వే సెటిల్‌మెంటు చేయించాలి.

3. బయలు ప్రజలు చేసిన— చేస్తూన్న దౌర్జన్యపు అక్రమణలను— అపి— వారిని భూములనుంచి తొలగించాలి.

4. పోడు వ్యవసాయమును నిషేధిస్తూ ఇంకా వ్యవసాయ మార్గమును గిరిజనులకు అలవరచాలి.

5 ఈ కార్యక్రమములకు— ఒక జిల్లా కలెక్టరు, ప్రస్తుతపు సిబ్బంది చాలరు. ఒక ప్రత్యేకమైన—సంస్థను—తమ మనుష్య దృష్టితో వెంటనే స్థాపించాలి.

———:o:———

ఆంధ్రపత్రిక ప్రతినిధి

గిరిజనులు అటకాయించటం మొదలుపెట్టారు.

గిరిజన సభలు జరుపటం—బకపరిపాటిగా మారింది. గిరిజనులు ఎర్రజండాలు పట్టుకుని— నినాదాలు చేస్తూ ఒక ఉద్యమ కార్యకర్తలుగా తయారయ్యారు.

అయితే 1963 సంవత్సరము నుండి జరుగుచున్న ఈ విప్లవ మార్గములను ప్రభుత్వం గుర్తించలేకపోయింది. అవి చేశారు, ఇవి చేశారు అనే నేరాలు బయలులోంచి వెళ్లిన రైతులు ఆలోచించటం— కాలం జరిగిపోతూంది.

ఈ లోపల కమ్యూనిస్టులు రెండు ముఠాలు అవటం— అందులో మార్క్సిస్టు కమ్యూనిస్టులు గిరిజనులలో ప్రతిభ సంపాదించడం జరిగింది. ఈ సిద్ధాంతాలను ప్రచారం చేస్తూన్న మహారథులూ, అతిరథులూ ఈ ప్రాంతాలకు రావటం— ఈ ప్రాంతాలలో పర్యటించటం గిరిజనులను 'గిరిజన సామ్రాజ్యము'ను స్థాపించుటకు ప్రోత్సహిస్తూ, జిల్లా సంఘాలూ— తాలూకా సంఘాలు స్థాపించటం జరిగింది.

శ్రీకాకుళం జిల్లాలో ఏజన్సీ ప్రాంతములకు విశాఖ జిల్లాలో వలె ఆఫీసర్లు కానీ, విలాస యాత్రికులు కాని పర్యటించటం జరగలేదు— జరిగే అవకాశములూ లేవు.

ఇదికాక—అటు ఒరిస్సాకీ, ఇటు మధ్య ప్రదేశమునకూ, ఇటు విశాఖజిల్లాకూ— ఏజన్సీ ప్రాంతములకు (ఈ ప్రాంతములలో అతివాద కమ్యూనిస్టు నాయకులకు) చాలా దగ్గర మార్గములు వున్నాయి.

అన్యమూ పుణ్యమూ ఎరుగని వో వేపున ఆర్థిక పీడితులూ, ఇంకో వేపున "గిరిజన సామ్రాజ్యము స్థాపించు కొండి" అనే నినాద పీడితులూ అయినారు.

భద్రగిరి సమీపిలో లేదిడి గ్రామమునకు వెళ్ళి చూస్తే హృదయమున్న మానవుడికి వారి జీవితము కడుపు తరిగిపోస్తుంది. పెద్దలూ, పిన్నలూ "యూస్"వల్ల శరీరంలో సగము భాగమునకు పైగా చర్మముండదు. నెత్తురు వుండు. గుడిపెల ముందర ఇప్ప పువ్వులు ఎండవేసి వుంటాయి. పువ్వులు ఎండాక బట్టీపెట్టి సారాతీస్తారు. జీలుగు చెట్లు కల్లు తీస్తారు. ఈ రెండు రకపు మద్య పానములోనూ విటమిన్సు వుంటాయి.

బయళ్లలో ప్రజల కన్నా గిరిజనులకు భావోద్రేకము ఎక్కువ. విలాసాలూ, స్పృత్వాలూ ఎక్కువ. ఒకరిని మోసం చేయటం తక్కువ.

కొన్ని వందల తరాలు— "పోడు వ్యవసాయము" అనుభవించి— తిండికి తోటు లేకుండా జీవితాలు గడిపారు. ఆ రోజులలో బయలు ప్రజలు— మన్యపు జ్వరములవల్లా, "బ్లెడ్‌వాటరు ఫీవరు"వల్లా— ఈ ప్రాంతమునకువెళ్ళి—గిరిజనుల సిరిసంపద అనుభవించటమునకు వీలుండేదికాదు.

ఇప్పుడు మన్యపు జ్వరములు తగ్గాయి. సుందులు వచ్చాయి. గిరిజనుల భోజనం అంతా బయలు ప్రజలకు హస్తగతమైంది.

ఆకలిబాధవల్ల ఏ మనిషైనా—ఏ పనికైనా సిద్ధ పడతాడు. ఈ సిద్ధమునకు— అతివాద కమ్యూనిస్టులు ఈ రోజున— శ్రీకాకుళం గిరిజనులను తయారు చేశారు.

రాష్ట్ర వార్తలు

హైదరాబాద్‌లో మహావిష్ణు యాగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 20— నవతరం సంఘసభ ప్రాంగణంలో విశ్వకల్యాణం కోసరం శ్రీ రామానుజాచారి ఉద్గాతగా, శ్రీ కె. కె. యమునాచార్యులు అధ్వర్యులుగా, శ్రీ కె. వరదాచారి బ్రహ్మగా సికింద్రాబాద్ గ్రౌండ్సులో ఏడు రోజులపాటు జరుగుతున్న శ్రీ మహావిష్ణుయాగము నిన్న ప్రారంభమైంది. దీనితోపాటు ప్రధానాచార్య అచార్యులుగా సుదర్శనయాగముకూడా నిన్న ప్రారంభమైంది. 12 అగ్నిగుండాలు ఏర్పాటుచేశారు. వాటిలో ఆర్థమూ హోమాలు జరగుతూన్నవి. చతుర్వేదపారాయణ,అష్టాదశపురాణ, అధ్యయనం, జపహోమాలు జరుగుతున్నవి. దాదాపు 150 మంది ఋత్విక్కులు ఇందులో పాల్గొన్నారు.

అనేకవేలమంది రాజధాని నగరవాసులు యీ యజ్ఞాన్ని చూచి పోతున్నారు. శ్రీ బులుసు అప్పన్నశాస్త్రి, శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్య గణపతి, శ్రీ ఈమని రామకృష్ణగణపతి, శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి గణపతి, శ్రీ సీతారామనాథ్, శ్రీ వేదల రామానుజస్వామి, శ్రీ అనుమోల రామనాథశాస్త్రి, శ్రీ బాలకవి శ్రీనివాసాచార్య ప్రభృతులు యిందు పాల్గొన్నారు.

దేవాదాయ శాఖ కమీషనర్ శ్రీ కొండ్రపోలు వాసుదేవరావు, యిన్వాళ సాయంత్రం సతీ సమేతంగా యాగశాలను దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వచ్చిన భక్తులందరూ యజ్ఞపురుషునికి పండ్లు, ఫలాలు, యజ్ఞ ద్రవ్యాలు సమర్పించి, హారతియిచ్చి తీర్థ ప్రసాదాలు తీసుకు వెడుతున్నారు.

శ్రీ బి. కృష్ణలాల్ యిన్వాళ శ్రీమాన్ రామానుజాచార్యకు, దేవాదాయ కమీషనర్ శ్రీ వాసుదేవరావుకు స్వాగతం చెప్పారు.

గుంటూరు ఫ్యాన్సీ వర్తక సంఘం

రజతోత్సవ వార్షికోత్సవంనిర్వహణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

గుంటూరు, మార్చి 19: గుంటూరు, పట్టణ కిరాణా, ఫ్యాన్సీ, జనరల్ మర్చంట్స్ అసోసియేషన్ 7వ వార్షికోత్సవం ఈ నెల 17వ తేదీన జరిగింది. భారత వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ తెల్లాకుల జాలయ్య అధ్యక్షత వహించారు. శ్రీ జాలయ్య మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి సభ్యులు చేస్తున్న కృషిని అభినందించారు. అమ్మకం పన్ను సవరణబిల్లు పై త్వరలో రాష్ట్ర స్థాయిలో ఇక్కడ సదస్సు ఏర్పాటు చేయడానికి వాణిజ్య మండలి నిర్ణయించి నట్లు శ్రీ జాలయ్య తెలియ జేశారు.

ప్రభుత్వం వర్తకులను కించ పరుస్తున్నదని, అనేక యిబ్బందులకు గురి చేస్తున్నదని పలువురు వక్తలు విమర్శించారు.

శ్రీ అలపాటి సాంబశివరావు ప్రసంగిస్తూ ప్రభుత్వం వర్తకులకు అడుగడుగునా సమస్యలను సృష్టిస్తూన్నదని ఆరోపించారు. వర్తకుడు మూడు రూపాయలు లాభం తీసుకుంటే అధిక లాభాపేక్ష పరులని విమర్శిస్తున్నారని, సహకార సంఘాలు, ప్రభుత్వ ఆహార వాణిజ్య సంస్థలు 11లు లాభం చేసుకొని సరకులు విక్రయిస్తుంటే ప్రజలు ఏమీ అనలేక పోతున్నారని శ్రీ సాంబశివరావు స్పర్శించారు.

అంతకు ముందు సంఘం కార్యదర్శి శ్రీ పొట్టి రాఘవరావు నివేదిక చదివారు శ్రీ కె. హనుమంతరావు సావనీర్ ఆవిష్కరించారు.

శ్రీయుతులు రాచపూడి వెంకట సుబ్బారావు, కాకరపర్తి సుబ్బారావు, పి. రామలింగం, డి. మోహనరావు ప్రభృతులు ప్రసంగించారు శ్రీ కె. నారాయణరావు వందనసమర్పణ చేశారు

శ్రీ వాశిరెడ్డి వెంకటసుబ్బయ్య మృతి

తెనాలి, మార్చి 21: విద్వత్కవి శ్రీ వాసిరెడ్డి వెంకట సుబ్బయ్యగారు 19 ఉదయం గుంటూరులో మరణించారు సంస్కృతాంధ్ర భాషలలో మంచి పాండిత్యము గడించారు. ప్రాకృతం, హిందీ, ఉర్దూ, ఆంగ్ల భాషలలో పరిచయం గలవారు. మహతి అను సాహిత్య మాసపత్రికకు సంపాదకులుగా వుండి నిర్వహించారు. భామినీ విలాసంగాథా సప్తశతి (గ్రంథములను సంస్కృత భాష నుండి తెలుగులో పద్య కావ్యములుగా అనువదించి పలువుర మన్ననలను పొందారు అక్షర రమ్యతను కైవసం చేసుకున్న సరస విద్వత్కవి. తెనాలి తాలూకాలో స్వగ్రామమైన పడ్లమూడి గ్రామానికి పంచాయితీ అధ్యక్షులుగా నుండి ప్రజాహిత కార్యాలెన్నో నిర్వహించారు. వీరికి 59 సంవత్సరాల వయస్సు. యిరువురు కుమారులు, యిరువురు కుమార్తెలున్నారు. (స్వ వి)

బందరు పెట్టెదుకాణాలహర్తాళ్

బందరు, మార్చి 21:—పెట్టె దుకాణాలకు పురపాలక సంఘం పన్నులు పెంచినందుకు నిరసనగా నేడుకిక్కడ కిల్లీ, సోడా వర్తక సంఘం వారు తమ దుకాణాలు మూసివేసి హర్తాళ్ ప్రారంభించారు.

పెంచిన రుసుం తగ్గించి పాత రేట్ల ప్రకారం మాత్రమే పన్నులు చేయవలందిగా కోరుతూ ఈ సంఘం పెట్టుకున్న మహజరుపై నిన్న జరిగిన పురపాలక సంఘ సమావేశంలో తీవ్ర చర్చ జరిగి మహజరు నిరాకరించ బడటంతో నేడు పెట్టె దుకాణాలు అన్ని బంద్ చేశారు.

పురపాలకసంఘ సమావేశంలో వ

పచ్చి పేరుగుంచి రెండెళ్ల పి. యు. సి.

పరీక్షల నిర్వహణకు ప్రతే కబోర్డు: శాసన మండలిలో విద్యామంత్రి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 24— 1969 విద్యాసంవత్సరంనుంచి రెండేళ్ల పి. యు. సి. విద్యను ప్రారంభించడానికి అవసరమైన ప్రాథమిక చర్యలన్నిటినీ తగినంత ముందుగానే తీసుకు చేయడం జరుగుతుందని నిన్న సాయంత్రం శాసనమండలిలో విద్యామంత్రి శ్రీ పి. వి. రాఘవులు చెప్పారు.

1969—70 విద్య సంవత్సరంనుంచి పాత్రమైన పి. యూనివర్సిటీ కోర్సును ప్రారంభించడంపై జరిగిన చర్చకు మంత్రి జవాబిస్తూ విద్యాలయ ఉపాధ్యక్షుల, ఇతర అధికారుల సమావేశాన్ని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఏప్రిల్ 1 న నిర్వహించి దీనిపై ఈ సమావేశం అనంతరమే ఈ పథకం అమలుకు ఖరారుచేయడం జరుగుతుందనీ చెప్పారు.

ఈ మార్పుకు ఏడాదికిపైగా వ్యవధి ఉన్నదనీ, ఇప్పటికే 320 లక్షల ప్రారంభ వ్యయం కాగలదనీ, సాలీనా రు— 115 లక్షల వ్యయం కాగలదనీ మంత్రి చెప్పారు.

ఇప్పటికున్న ఏర్పాటు ప్రకారం ఇంటర్మీడియట్ విద్యకు సంబంధించి ప్రాథమిక ఏర్పాట్లు చేయడమే ఈ కోర్సును ప్రారంభించడానికి ముందే పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి చెప్పారు.

ఈ రెండేళ్ల పి. యు. సి. కోర్సుకు రాష్ట్రాన్ని మొత్తం 4 విద్యావిభాగాలు, సిలబస్, ఉమ్మడి పరీక్షలు ఉంటాయని విద్యామంత్రి వెల్లడించారు. ఈ కోర్సును విశ్వవిద్యాలయాలకు అనుబంధంగా నిర్వహిస్తారనీ, ఇలా పరీక్షల నిర్వహణకు ఇంటర్మీడియట్ బోర్డును ఏర్పాటుచేయడం అవసరం కావచ్చునని, కూడా ఆయన చెప్పారు. ఇంటర్మీడియట్ కళాశాలలకు తమ తరపున గుర్తింపు ఇచ్చేపని అధికారాన్ని విశ్వవిద్యాలయాలు తాత్కాలికంగా ఈ బోర్డు కు అప్పగించి రావచ్చునన్నారు. ఈ కోర్సుకు సంబంధించిన, విద్యా విధానాన్ని విశ్వవిద్యాలయాలు అనుసరించి రూపొందిస్తున్నాయన్నారు.

1969 మార్చిలో పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే ప్రథమ తరగతి విద్యార్థులను ఈ కొత్త ఇంటర్మీడియట్ కోర్సులో 1969లో మొదటి బ్యాచ్‌గా చేర్చు కుంటారని మంత్రి చెప్పారు

శ్రీయుతులు వి. పి. రామచారి, ఎన్. [illegible] అమ్మాదేవి, డి. సుబ్రహ్మణ్యం, ఎ. హాక్ బాగభూషణం, విశ్వనాథ్ [illegible] శ్రీమతి కనకరత్నమ్మ చర్చలో పాల్గొన్నారు. ఈ కోర్సు ప్రారంభించడానికి ముందే ఏర్పాట్లను చేయవలసిన అవసరాన్ని వీరు పేర్కొన్నారు.

పోలీసు ఉద్యోగిపై ఎం. ఎల్. ఎ. ఫిర్యాదు

విద్యాదిని విచారించవలసిందుకు సభాపతి ఆదేశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23 : ఒక అధికారి పేరు పేర్కొని గూర్చి పై అధికారికి ఒక శాసన సభ్యుడు సమర్పించిన వినతిపత్రంపై విచారణ జరిపించడం అవసరమని ఈ శాసనసభ్యుడు ఆ శాసనసభ్యుని అసలు పేరు పేర్కొనకపోవడం గర్హనీయమని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసనసభలో అన్నారు

అనంతపురంజిల్లా పమిడిగ్రామంలో పోలీస్ సబ్—ఇన్‌స్పెక్టర్ ప్రజలను కష్టాలకు గురి చేస్తున్నాడని, ఆ అధికారిపై తాను పై అధికారులకు ఫిర్యాదు చేశానని, ప్రభుత్వం ఈ విషయంలో ఏమి చర్య తీసుకున్నదనీ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ కె. పి. శ్రీరంగయ్యచెట్టి ముఖ్యమంత్రిని ప్రశ్నించగా, సభ్యుడు సమర్పించిన వినతిపత్రంపై అధికారులు విచారణజరిపారనీ, ఆరోపణలలో వాస్తవం లేదని తేలిందనీ శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. అయినప్పటికీ, ఇకముందు ఎలాంటి ఫిర్యాదులకు తావు ఇవ్వని విధంగా నడుచుకోవాలని పోలీస్ అధికారిని మందలించటం జరిగిందని ఆయన అన్నారు

విచారణ జరుగుతున్న విషయం తమకు తెలియజేయలేదనీ, ఆ సందర్భంలో తమను విచారించలేదనీ శ్రీ రంగయ్యచెట్టి ఆరోపించారు

వినతిపత్రం సమర్పించిన శాసనసభ్యుని కూడా సంప్రదించకుండా చేసిన విచారణ స్వరూపం ఎలాంటిదో అర్థంకావడంలేదని సభాపతి శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

సభ్యుని విచారించకుండా, ఆయన చేసిన ఆరోపణలు నిరాధారమని విచారణ అధికారులు కొట్టి వేయడం లక్ష్యపణీయమని పలువురు ప్రతిపక్ష సభ్యులు నొక్కి వాదించారు.

ఆ పోలీస్ అధికారిపై పెద్ద ఆరోపణలు వచ్చి రాలేదనీ, ఇంత చిన్న వ్యవహారంపై పెద్దగా చర్చ అవసరమనీ ముఖ్యమంత్రి అన్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చిన తర్వాత కూడా ప్రతిపక్ష సభ్యులు ప్రశ్నలు వేయడానికి ఉద్యుక్తులు కాగా, ఇట్టి సభలో రావడం వారికి (ప్రతిపక్షానికి) తగదు" అని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఎత్తి చూపించారు.

ఎలాంటి సందర్భం (ముఖ్యమంత్రి) ఇచ్చే సమాధానాలు పోలీసులకు పండుగ.

చిన్ననీటి వనరులు

(6 వ పేజీ తరువాయి)

నియోజక వర్గాలలో జతపరచాలని సూచించారు.

శ్రీ మహమ్మద్ రాజాబ్ ఆలీ (అతికమ్యూనిస్టు) మాట్లాడుతూ భద్రాచలం అడవి భూములనుండి అక్కడ సాగుచేసే గిరిజనులను గెంటివేయడంపై విమర్శించారు. బంజర్ల పంపిణీ కార్యక్రమం చాలా మందంగా జరుగుతోందన్నారు.

శ్రీ గడ్డన్న (కాం) మాట్లాడుతూ, గిరిజన సంక్షేమ పథకాలకు కేటాయింపులను ఎక్కువ చేయాలని కోరారు.

శ్రీ జి. సైదయ్య (కాం) మాట్లాడుతూ తమ నియోజక వర్గం(గజ్వేల్)లో హరిజన విద్యార్థులకోసం పది హాస్టల్స్‌ను నెలకొల్పవలసిందిగా కోరారు.

శ్రీ చల్లా సుబ్బారాయుడు(కాం)మాట్లాడుతూ ప్రణాళికలు కార్యక్రమాలు గురించి ఎంత మాట్లాడుతున్నా, శాశ్వత క్షామ నివారణ చర్యలను ఇంకా అమలు చేయనందుకు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ ఒ. వెంకటసుబ్బయ్య (కాం) చిన్ననీటి వనరుల పథకాలను మంజూరు చేయడంలో నెల్లూరు జిల్లాలో మెట్ట తాలూకాలను పూర్తిగా విస్మరించారని ఫిర్యాదుచేశారు. కొన్ని ఏళ్లక్రితం గండిపడ్డ పాత చెరువులకు మరమ్మతులు జరగడమే లేదన్నారు.

శ్రీ సి. వి. కె. రావు (ఇండి) సమాచార, జన సంబంధ శాఖ పని చేస్తున్న తీరును విమర్శిస్తూ, దీనిని వెంటనే రద్దు చేయాలని కోరారు.

పంచాయతీరాజ్ విధానానికి తాము వ్యతిరేకిని కాదంటూ, ఈ శాఖ పార్టీపర్గ ప్రాబల్యాలనుంచి వైదొలగాలన్నారు.

మంత్రులలో సమన్వయం లేదని శ్రీ రావు ఆరోపిస్తూ, మంత్రుల సంఖ్యను తగ్గించడం వల్ల దీనిని సాధించవచ్చునన్నారు.

శ్రీ పి. శేషావతారం (అ. కమ్యూ) మాట్లాడుతూ గోదావరి నత్రిమ డెల్టా మునిగిపోకుండా ఎండేందుకు గొంటూరు, మొగల్తూరు ప్రాజెక్టుల ప్రత్యేక జరగాలన్నారు.

శ్రీ దేవ్ షా (కాం) ప్రసంగిస్తూ, గిరిజన సంక్షేమ పథకాలకు తగినంత కేటాయింపులు జరగాలన్నారు. అదిలాబాద్ జిల్లాలోని గిరిజనుల అత్యవసర సమస్యలను కొన్నిటిని ఆయన ప్రభుత్వ దృష్టికి తెచ్చారు

శ్రీ పి. నారాయణదాస్ (కాం) మాట్లాడుతూ కర్నూలు జిల్లాలోని ఆలూరు మున్నగు గ్రామాలకు మంచి నీటి సరఫరా పథకాలను వెంటనే అమలు చేయాలని కోరారు. మెట్ట భూముల సాగుకు వీలుగా గుంతకల్ కాలువను అలూరువరకు పొడిగించాలని కోరారు.

హాస్టల్‌లో విద్యార్థికి ఇస్తున్న బోర్డింగ్ గ్రాంట్‌ను రు 20 నుంచి రు. 30 కు పెంచాలని కోరారు.

—:o:—

భూసార పరిశోధన సంస్థ

న్యూఢిల్లీ, మార్చి 24— భూమి ఉరక, ఉప్పువేయడం వగైరా భూసార సమస్యల పరిశోధకు సంబంధించిన ఒక కేంద్రాన్ని హర్యానాలోని హిస్సార్‌లో నెలకొల్పుతున్నారు. ఈ రకమైన పరిశోధనలకు సంబంధించిన కేంద్రం దేశం మొత్తంమీద ఇదే మొదటిది.

ప్రజల మనిషి శ్రీ ప్రకాశం

[హైదరాబాదులో ఆంధ్ర కేసరి శ్రీ ప్రకాశం పంతులుగారి విగ్రహ ప్రతిష్ఠ మార్చి 26 సోమవారం జరుగుతున్నది. ఆ సందర్భంలో ఈ వ్యాసాన్ని ప్రచురిస్తున్నాము —సం.]

భారత దేశానికి గాంధిజీ ఎటువంటివాడో ఆంధ్రులకుఆంధ్రకేసరిఅటువంటివాడు. గాంధీజీ నాయకత్వాన ఆనాడు కొండా వెంకటప్పయ్య పంతులు, బులుసు సాంబమూర్తి, డాక్టర్ పట్టాభి, కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, మోచర్ల హనుమంతరావు ప్రభృతులైన యోధాగ్రేసరులు నడిచారు. వీరిలో ఒక్కొక్కరు ఒక్కొక్క రంగంలో సమగ్రమైన కృషిచేసి ప్రజల మన్ననలు పొందారు. ఐతే వారందరూ ఒక యెత్తు, ఆంధ్ర ప్రజల దృష్టిలో ప్రకాశంగారు ఒక ఎత్తు. ఆయనను ప్రజలు అందరికంటే మిన్నగా ప్రేమించారు. నిజానికి గాంధిజీకి ప్రకాశంగారికి అభిప్రాయ భేదం వచ్చినా, ఆంధ్ర ప్రజలు ప్రకాశం గారివైపే మొగ్గుచూపారేమో అన్నంతమక్కువగా ఆయనను ప్రజలు అభిమానించారు.

రాష్ట్ర స్థాయిలోనే కాక, యావద్భారత స్థాయిలో కూడా మహానాయకుడనిపించుకున్న ప్రకాశం పంతులుగారు తెలుగువాడు కావడం ఆంధ్రప్రదేశ్ ప్రజలందరి అదృష్టమనే చెప్పాలి. ఆంధ్రులల్లోని ఆవేశ గుణానికీ, అవుదార్యానికీ, తెలివితేటలకూ, కార్యదక్షతకూ, నిర్భయత్వానికీ, ధైర్య సాహసాలకూ ప్రకాశం పంతులుగారు నిజమైన ప్రతినిధి.

ప్రకాశం పంతులుగారు సంపూర్ణ జీవితం గడిపారు. అన్ని విషయాలలోనూ, రంగాలలోనూ ఆయన సంపూర్ణ మానవుడుగా పరిగణించబడినారు. జనవరి 1872 ఆగస్టు 23 వ తేదీ, గుంటూరు జిల్లా, ఒంగోలు తాలూకా కనుపర్తి గ్రామంలో, తండ్రిగారు మున్సబు. మామూలు మధ్య తరగతి కుటుంబం. నాయుడుపేట, ఒంగోలు, రాజమండ్రీలలో విద్యాభ్యాసం చేసిన తర్వాత మద్రాసు న్యాయ కళాశాలలో రెండవ గ్రేడ్ ప్లీడరు డిప్లొమా పొందారు. కొన్నాళ్లు ఒంగోలులో ప్రాక్టీసుచేసిన తర్వాత రాజమహేంద్రవరం చేరారు. అక్కడికి చేరి అనతికాలంలోనే పట్టణ రాజకీయ రంగంలో ప్రముఖ పాత్ర వహించి 29 సంవత్సరాల ప్రాయంలోనే రాజమండ్రి పురపాలక సంఘానికి అధ్యక్షులైనారు. 1904 లో ఇంగ్లండు వెళ్లి ఆలియేళ్ల తర్వాత ప్రకాశం పంతులుగారు బారిస్టరుగా తిరిగి వచ్చి, మద్రాసులో ప్రాక్టీసు సాగించారు. అదేకాలంలోనే మద్రాసు న్యాయవాదుల్లో ఆయనకు ప్రముఖ స్థానం లభించింది. వృత్తిమీద ఆదాయం బాగా పెరిగింది. నిజానికి అప్పటినుండి ఆయన ఆ వృత్తినే అంటిపెట్టుకుని వుంటే లక్షలు, కోట్లు గడించేవాడు. కాని ఆయన వృత్తి అది కాదు. కోట్ల రూపాయలు గడించడం కాదు. కోట్లది ప్రజల హృదయాలలోని ప్రేమాభిమానాలను గడించడం ఆయన జీవిత లక్ష్యం. 1921 లో గాంధిజీ పిలుపు నందుకొని ప్రాక్టీసు వదిలేసి రాజకీయ రంగంలో దూకారు. ఆ రోజుల్లో ఆ విధంగా వృత్తి త్యాగంచేసి స్వాతంత్ర్య సంగ్రామ రంగంలో దూకిన వారిలో ప్రకాశం పంతులుగారు ప్రథమ శ్రేణిలోని వారు.

1921లో ప్రకాశంపంతులుగారు ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘం అధ్యక్షులుగా ఎన్నికై దాదాపు 13 సంవత్సరాలపాటు ఆ పదవిని విజయవంతంగా నిర్వహించి ఆంధ్ర దేశంలోకలిగిన రాజకీయ చైతన్యానికి కారణభూతులయ్యారు. గాంధిజీ ప్రవేశపెట్టిన మద్యపాన నిరాకరణోద్యమం, విదేశీయ వస్త్రబహిష్కారాలకు ప్రజలను సన్నద్ధం చేయటంలో ప్రకాశం పంతులుగారు అద్వితీయమైన పాత్ర నిర్వహించారు. ప్రకాశంపంతులుగారి జీవితంలో చిరస్మరణీయమైనదీ, ప్రజలకు ఆయనపట్ల గాఢమైన ప్రేమాభిమానాలు కలగడానికి కారణభూతమైనదీ సైమన్ ప్రతిఘటనోద్యమం. తుపాకీగుండ్లకు ఎదురొడ్డి నిలిచిన మహావీరుడుగా ఆయన ప్రజల మనస్సుల్లో చెరగని స్థానం సంపాదించుకున్నాడు. పరప్రభువుల గుండెల్లో బల్లెమై, ప్రజల స్వాతంత్ర్య వాంఛల విస్ఫూర్తికి చిహ్నమై ప్రకాశం పంతులుగారు భారత రాజకీయ రంగములో నిలవిహారం చేశారు. ఆంధ్ర'కేసరి' బిరుదు ఆయనపట్ల సార్థకమైంది. వనంలో వ్యాఘ్రరాజులాగా ఆంధ్రప్రజలకు ఆయన మకుటంలేని మహారాజు.

ప్రజల్లో స్వాతంత్ర్య ప్రబోధం చేయడానికి పత్రికలు నిర్వహించగల ప్రముఖ పాత్రను గుర్తించినవారిలో ప్రకాశంపంతులుగారు దాదాపు ప్రథములు. ఆయన స్థాపించిన స్వరాజ్య పత్రిక ఆనాడు దేశంలో చైతన్య విస్ఫూర్తికి ఎంతో దోహదం చేసింది. శ్రీయుతులు కోటంరాజు పున్నయ్య, ఎం. చలపతిరావు, భాస్వా సుబ్బారావు, కృపానిధి, కోలవెన్ను రామకోటీశ్వరరావు, కుందూరి ఈశ్వరదత్తు ప్రభృతులైన ప్రముఖ పత్రికా సంపాదకులందరూ ప్రకాశంపంతులుగారి వద్ద "జర్నలిజం" నేర్చుకున్నవారే.

ఉమ్మడి మదరాసు రాష్ట్రంలో రెవిన్యూ శాఖ మంత్రిగా జమీందారీ రద్దు కార్యక్రమానికి ఆయన అంకురార్పణ చేశారు. జమీందారీ వ్యవస్థ ఇనుప పాదాలక్రింద పడి నలిగిన రైతాంగానికి ఆయన అమృతభిక్ష పెట్టాడంటే అతిశయోక్తి లేదు. ఆంధ్రదేశములో చరఖా, ఖద్దరు మొదలగు నిర్మాణ కార్యక్రమాల ప్రచారానికి ప్రకాశంపంతులుగారు ఎంతో శ్రమచేశారు. అన్నింటికంటే ముఖ్యమైనది, ఈనాడు మనం అనుసరిస్తున్న ప్రజాస్వామ్య విధానానికి తలమానికంగా సంస్థలింపబడుతున్న పంచాయతీరాజ్య భావానికి ఆయనే మూల పురుషుడు. ఆనాడు ప్రకాశం పంతులుగారు ప్రతిపాదించిన ఫిర్కా అభివృద్ధి పథకం నాటికీ నేటికీ సాటిలేనిది.

నలభై సంవత్సరాల దీర్ఘ పోరాటం తర్వాత ఆంధ్రుల చిరకాల వాంఛితమైన ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పడినప్పుడు ప్రజానాయకుడు ప్రకాశంగారిపట్ల మన గౌరవానికీ, కృతజ్ఞతకూ చిహ్నంగా ప్రథమ ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నాం. ఆయన హేయాంత్య నాగార్జునసాగర్, హైకోర్టు, తిరుపతి విశ్వవిద్యాలయంవంటి అతి ముఖ్యమైన పథకాలకు అంకురార్పణ జరిగింది.

ప్రకాశంపంతులుగారివంటి నాయకుడు మళ్లీ కొన్ని శతాబ్దాల వరకు మనకు లభించడం దుర్లభం. హైదరాబాద్‌లో ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించి ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు ఆయనపట్ల తమ కృతజ్ఞతా గౌరవభావాలను వెల్లడింపకోడం ఎంతైనా సమంజసము.

— ఒక విలేఖరి

మద్రాసు రాష్ట్రంలో సి. బి. ఐ.

మద్రాసు, మార్చి 24— మద్రాసు రాష్ట్రంలో కేంద్ర నేరపరిశోధనసంస్థ (సి. బి. ఐ.) పనిచేయడాన్ని రాష్ట్ర ప్రభుత్వం సహించి పూరుకొంటున్నదనీ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నిన్న శాసన సభలో చెప్పారు.

అంతకుముందు పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ ఎస్. ఆర్ముగస్వామి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కేంద్రప్రభుత్వం ఒక రాష్ట్రప్రభుత్వంపై నిఘా చేయడం ఉచితమేనా అని అడిగారు.

సి. ఐ. డి. కేంద్రప్రభుత్వానికి పంపే నివేదికల నకళ్లు తనకు రావడంలేదని ముఖ్యమంత్రి చెప్పారు. తన పూర్వులు (కాంగ్రెస్ ముఖ్యమంత్రులు) ఈ నివేదికల ప్రతులను పొంది వుండవచ్చునన్నారు.

పార్టీలకు కంపెనీ విరాళాల నిషేధం ప్రమాదకరం

కేంద్ర మాజీ మంత్రి పాటిల్ వివరణ

బొంబాయి, మార్చి 24 :

రాజకీయ పక్షాలకు కంపెనీల విరాళాలను నిలిపివేసే ప్రతిపాదన ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా 'నిజాయితీరహితం' చేయగలదని, రైల్వేశాఖ మాజీమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నిన్న యిక్కడ అన్నారు.

కాంగ్రెస్ ఒక్కదానికేగాక, ఎన్నికలలో పోటీచేసే అన్ని పార్టీలకు డబ్బు అవసరమని శ్రీ పాటిల్ చెప్పారు. వాటికి నిధులు లభించే మార్గాలను మూసివేస్తే, ముందు నిజాయితీ అయిన మరొక మార్గాన్ని కనుగొనకపోతే, ఈ పార్టీలు ఇతర పద్ధతులకు పడిగడతాయని ఆయన పేర్కొన్నారు.

అఖిలభారత పారిశ్రామిక సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, కొన్ని దేశాలలో రాజకీయ సన్నివేశం ఎన్నికల ఖర్చులో అధిక భాగం ప్రభుత్వమే భరిస్తుందనీ, భారత్‌లో పార్టీ అభ్యర్థుల బహుళ సంఖ్య కారణంగా ఇది సాధ్యంకాదనీ ఆయన చెప్పారు.

ఇంజనీర్లలో నిరుద్యోగం గురించి ప్రస్తావిస్తూ, ఈ సమస్య నివారణకు ఇంజనీరింగ్ విద్యా సంస్థలకు అడ్మిషన్ల సంఖ్యను తాత్కాలికంగా తగ్గించాలన్న సూచనకన్నా 'పరిహాసాస్పదమూ, ప్రమాదకరమూ' అయిన సూచన మరొకటి లేదని ఆయన హెచ్చరించారు. పట్టభద్రులు, మెట్రిక్యులేట్ల విషయంలోకూడా ఇదే సిద్ధాంతాన్ని అమలుచేస్తే, యువతకు అవకాశాలు నాశనం అయిపోతాయని ఆయన విమర్శించారు.

ఇలాంటి 'చౌకబారు నివారణోపాయాలను' గురించి మాట్లాడే బదులు, ప్రభుత్వం మార్గాన్ని పరిష్కరించి, దేశాన్ని ప్రగతి మార్గం వైపు నడిపించాలని ఆయన చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థ, రాజకీయాలు, ప్రజాస్వామ్య నిర్వహణ అత్యంత హీనంగా ఉండటం అందరికీ ఆందోళన కలిగిస్తున్నదనీ, 'తేలిక మార్గాల' కోసం చూడడానికి ఇది సమయం కాదనీ ఆయన వివరించారు.

"మొగల్ పాదుషాలపాలి బతుకుతున్నప్పటికీ" పార్లమెంటులోను, పెద్దల సోషలిజం గురించి 'కేంద్రానికి మామీద పట్టాన' ఉండడం గురించి మాట్లాడటం కొందరికి నిలాపుమైపోయిందనీ, "మధ్యేమార్గం" అవలంభించడంలో విశ్వాసం ఉన్నట్టు, ప్రభుత్వం చెబుతున్నదనీ అంటూనూ, పరిస్థితులు అర్థరహితంగా తయారైనదనని శ్రీ పాటిల్ చెప్పారు. "కనీసం సూర్యుడికోసం, మన్నా నిజాయితీతో, క్రియాశీలకంగా ఎందుకు ఉండరాదు ?" అని ఆయన ప్రశ్నించారు.

ఆ తర్వాత అఖిలభారత దిగుమతిదారుల సంఘంలో ప్రసంగిస్తూ, దేశీయమైన మార్గాలు ప్రాతిపదికగా ప్రభుత్వం క్రియాశీలకమైన విధానాలను అనుసరించాలని ఆయన చెప్పారు.

శ్రీ పాటిల్ నిన్న ఇక్కడ ఒక పత్రికా ప్రకటన చేస్తూ, బీజపూర్‌నుంచి లోక్‌సభకు ఉప ఎన్నికలో తాము పోటీ చేయబోవడం లేదని ప్రకటించారు. ఈ ఉపఎన్నికలో పోటీ చేయవలసిందని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప తమకు సూచించారనీ, చెబుతూ, అయితే జిల్లాస్థాయిలో కాంగ్రెసువర్గాలలో ఏకగ్రీవత్వం లేనందున, తాము నగరపాలక సంఘం ఎన్నికలలో తీరికలేకుండా ఉన్నందువల్ల ఆ ఏకగ్రీవత్వం సాధనకు కృషిని వ్యవధి లేనందున తాము పోటీ చేయడంలేదని ఆయన వివరించారు.

ఆరబ్ శిఖరాగ్ర సభ ప్రతిపాదన

8 దేశాల సమ్మతి

అమ్మాన్, జోర్డాన్, మార్చి 23 : అరబ్ సిఖరాగ్రసభ జరగాలని జోర్డానురాజు హుస్సేను చేసిన విజ్ఞప్తిని 14 అరబ్ ప్రభుత్వాలలోను ఎనిమిది ప్రభుత్వాలు ఆమోదించాయని నిన్న ఇక్కడ అధికార్థపకటన వెలువడింది.

జోర్డాను ప్రతిపాదనను ఆమోదించిన వాటిలో సౌదీఅరేబియా, ఎమెన్, దక్షిణయెమెన్, ఈజిప్టు, ఇరాక్, లెబనాన్, కువైట్, సూడాన్‌లు వున్నాయి.

జోర్డాన్‌పై ఇజ్రేలు చేసినదాడిని పురస్కరించుకుని రాజు హుస్సేను పై విధంగా విజ్ఞప్తి చేశారు.

—:o:—

న్యూఢిల్లీ, మార్చి 23 : మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీని నిషేధించాలని కోరుతూ కాంగ్రెస్ సభ్యుడు శ్రీ పి. సి. వర్మ ప్రతిపాదించినతీర్మానంరచనసరిగ్గా లేనందువల్లదానిపై చర్చకు లోక్‌సభ సభాపతి నిన్న అనుమతి యివ్వలేదు.

ప్రాథమిక విద్య కేంద్రం ఆధిపత్యంలోకి రావాలి

పార్లమెంటు ఇష్టాగోష్ఠి సలహా సంఘ సమావేశంలో విద్యామంత్రి సేన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 23— దేశమంతటా ప్రాథమిక విద్యను పటిష్టంచేసి, విద్యార్థులలో జాతీయతా భావాన్ని ఉద్దీపింపజేసేందుకు, ప్రాథమిక విద్యను కేంద్ర ప్రభుత్వ అదీనంలోకి తీసుకురావాలని, లేదా కనీసం దానిని ఉమ్మడి జాబితాలో చేర్చాలనీ కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణ సేన్ నేడు అభిప్రాయపడ్డారు.

ఈ లక్ష్యసాధనకై తమ శాఖ తాలూకు పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘం సభ్యుల సహాయాన్ని డాక్టర్ సేన్ అర్థించారు.

విద్య విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలను "స్పష్టంగా" నిర్వచించాలనీ, అది జరిగితేనే కేంద్ర విద్యా శాఖ కట్టుదిట్టమైన ఫలితాలు సాధించేందుకు తన కార్యకలాపాలను రూపొందించుకునే వీలు ఉంటుందనీ ఆయన చెప్పారు.

ప్రాథమిక, సెకండరీ స్థాయిలో విద్య ఒక జాబితాలో ఉన్నందున, ఒక రాష్ట్రానికి, మరొక రాష్ట్రానికి పాఠ్య పుస్తకాలు మారుతున్నాయనీ, సమైక్యత, మతాతీత విధానం, సాంస్కృతిక సారికలు, సహనంవంటి జాతీయ విలువలు పిల్లలకు తెలియక పోవడం తరచుగా సంభవిస్తున్నదనీ డాక్టర్ సేన్ తెల్పారు.

ఈ ఏడు జూలై మాసంనుంచి పనిచేయనున్న నెహ్రూ విశ్వవిద్యాలయం ఫెడరల్ వ్యవస్థగా ఉంటుందని ఆయన చెప్పారు.

ప్రాథమిక, హయ్యర్ సెకండరీ, కళాశాల ఉపాధ్యాయులకు దేశ వ్యాప్తంగా ఒకే విధమైన వేతనాల స్కేళ్లు ఉండాలని పలువురు సభ్యులు విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ సేన్, ఆ సభ్యులకు ప్రత్యుత్తరమిస్తూ విశ్వవిద్యాలయాల విరాళాల సంఘం సిఫార్సు చేసిన వేతనాల స్కేళ్లు ఇప్పుడు పెక్కు రాష్ట్రాలలో అమలులోకి వచ్చాయనీ, ప్రాథమికోపాధ్యాయుల జీతాలు పెంచవలసిందని తమ శాఖ రాష్ట్ర ప్రభుత్వాలను పత్రిక్రి చేస్తున్నదనీ చెప్పారు.

ఎన్నికల దుఃఖాస్తుల్లో కాశ్మీర్ హైకోర్టు తీర్పుపై అపీలు

సుప్రీం కోర్టులో విచారణకు అవకాశమిస్తూ రాజ్యసభచే బిల్లు ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 23 : ఎన్నికల దరఖాస్తులపై జమ్మూ—కాశ్మీరుహైకోర్టుయిచ్చిన తీర్పుపై చేసుకొనే అప్పీళ్లను విచారించడానికి సుప్రీంకోర్టుకు అధికారం యిచ్చే బిల్లును నేడు రాజ్యసభ ఆమోదించింది.

బిల్లుపై జరిగిన చర్చకు న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ మహమ్మద్ యూనుస్ సలీమ్ సమాధానం చెబుతూ, గత సాధారణ ఎన్నికలలో జమ్మూకాశ్మీర్‌లో అనేక నామినేషన్ పత్రాలు నిరాకరింపబడటంలో ఎంతమాత్రం ఆందోళన చెందవలసిన అవసరం లేగని అన్నారు.

నామినేషన్ పత్రాలు తిరస్కరింపబడిన వారిలో యిద్దరు తక్కువ వయస్సు కలవారనీ, తొమ్మిదిమంది ప్రభుత్వ ఉద్యోగాలలో వున్నవారనీ, 8 మంది డిపాజిట్ కట్టలేదని, 28 మంది ప్రభుత్వ కంట్రాక్టరులనీ వివరించారు.

కాశ్మీరులో ఎన్నికలు న్యాయంగా జరిగాయనటానికి నిదర్శనం జాతీయ మహాసభ నాయకుడు బక్షీగులాం అహమ్మద్ పార్లమెంటులో కూర్చుని వుండటమేనని గూడా కేంద్ర ఉపమంత్రి పేర్కొన్నారు.

చర్చలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్త మాట్లాడుతూ, గత సార్వత్రిక ఎన్నికల్లో కాశ్మీరులో 30 శాతం నామినేషన్ పత్రాలు తిరస్కరింపబడటం ఆశ్చర్యకరంగా వున్నదని అన్నారు.

నామినేషన్ పత్రాలు తిరస్కరింపబడటం గురించి కేంద్ర న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ సలీం తమ ప్రసంగంలో ప్రస్తావించి, వీటిలో చాలా దరఖాస్తులు హైకోర్టు ఎదుటవుండటం వలన తాము ఏమీ చెప్పజాలమని అన్నారు.

షేక్ అబ్దుల్లాతో ఏదోవిధంగా ప్రధాన మంత్రి చర్చలు ప్రారంభించి కాశ్మీర్‌లో రాజకీయ పరిష్కారమార్గం కనుగొనాలని శ్రీ భూపేష్‌గుప్త సూచించారు.

భారత యూనియన్‌లో కాశ్మీర్‌కు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించాలని అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నిరేన్‌ఘోష్ కోరారు.

వియత్నామ్ విధానం

అమెరికాచే సమగ్ర పరిశీలన: హంఫ్రీ వెల్లడి

పిట్స్‌బర్గ్, మార్చి 23: జాన్సన్ ప్రభుత్వం వియత్నామ్ విధానాన్ని సమగ్రంగా పరిశీలిస్తున్నదని అమెరికా ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ నిన్న ఇక్కడ జరిగిన డెమొక్రాటిక్ పార్టీ ప్రాంతీయ మహాసభలో చెప్పారు.

గత కొన్ని రోజులుగా వియత్నామ్ విధానం పై తీవ్ర పరిశీలన కొనసాగుతున్నదని శాంతి అన్వేషణకోసమై ఈ పరిశీలన జరుగుతున్నదని ఆయన తెలిపారు.

వియత్నామ్‌లో అమెరికా విధానాన్ని పరిశీలించడానికి ఒక సంఘాన్ని చేయాలని రాబర్టు కెనెడీ జాన్సన్‌కు విజ్ఞప్తి చేయగా, జాన్సన్ అందుకు నిరాకరించారు. దీనిపై అధ్యక్షపదవి పోటీలో జాన్సన్‌పు తాను సవాలు చేస్తానని కెనెడీ ప్రకటించారు. ఈ వ్యవహారం జరిగిన ఎనిమిది రోజుల తర్వాత హ్యూబర్ట్‌హంఫ్రీ పై ప్రకటన చేశారు.

—:o:—

పన్నెండు ప్రేళ్ల పాప

మస్కట్, సిసిలీ, మార్చి 24 నిన్న ఇక్కడ జన్మించిన ఒక పాప చేతికి 12 వ్రేళ్ళు వున్నాయి. కాలికికూడా 12 వ్రేళ్ళు, నోటిలో బాగా పెరిగిన ఆరు దంతాలు వున్నాయి.

—:o:—

శ్రీ గిరి మద్రాసు పర్యటన

మద్రాసు, మార్చి 23 : ఉపరాష్ట్రపతి శ్రీ . వి. గిరి మార్చి 24 నుంచి 12 రోజులు మద్రాసు రాష్ట్రంలో పర్యటిస్తారు. విదంబరం, వైవెల్లి, మయూరం, కుంభకోణం, తిరువీరవల్లి, ఈరోడ్, కోయంబతూరు సందర్శించి, అక్కడ నుంచి పొంగూరు వెళ్ళి, ఏప్రిల్ 4 వ తేదీకి మద్రాసు చేరతారు. ఆ రాత్రికి రైలులో యలుద

అబ్దుల్లా కోరిక నెరవేరడం అవసరం

రాజ సభలో భూపేషగుప్తా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 24— కాశ్మీర్ రాజకీయ పరిష్కారం సాధనకు కొత్త ప్రతిపదికను కనుగొనడానికిగాను షేక్ అబ్దుల్లాతో 'ఏదో ఒకరకమైన సంభాషణలు' ప్రారంభించవలసిందని, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్తా అన్నారు.

జమ్మూ కాశ్మీర్ ప్రజా ప్రాతినిధ్యం (అనుబంధ) బిల్లుపై రాజ్యసభ చర్చలో ప్రసంగిస్తూ, షేక్‌తో అవగాహన నెరుగు పరుచుకోవడానికి మార్గాలు రూపొందించాలని ఆయన చెప్పారు.

షేక్ అబ్దుల్లా విడుదల ఒక 'ప్రయోజనకరమైన' ప్రధాని అభివర్ణించడం 'పూర్తిగా అర్థరహితం, విజ్ఞతారహితం' అని ఆయన పేర్కొన్నారు. షేక్ ప్రసంగాలపై గోలపెట్టడం వల్ల ప్రయోజనంలేదనీ, ఆయన ప్రాముఖ్యాన్ని గుర్తించి, ఆయనతో ఏదో ఒక రీతిన సంభాషణలు ప్రారంభించాలని శ్రీ భూపేష్ గుప్తా పేర్కొన్నారు.

ఎన్నికల దరఖాస్తులపై కాశ్మీర్ హైకోర్టు తీర్పుపై వచ్చిన అప్పీళ్లను విచారించే అధికారాన్ని సుప్రీంకోర్టుకు ఇవ్వడానికి, ఈ ప్రజా ప్రాతినిధ్యం (అనుబంధ) బిల్లు ఉద్దేశించబడింది

న్యాయశాఖ ఉపమంత్రి శ్రీ మహమ్మద్ అమీన్ పలీమ్ బిల్లును ప్రతిపాదిస్తూ, ఇదివరకటి చట్టం ప్రకారం ఎన్నికల దరఖాస్తులను విచారించే అధికారం ట్రిబ్యునల్‌కు ఉందనీ, ఇప్పుడది హైకోర్టుకు బదలాయింపబడుతున్నదనీ చెప్పారు.

శ్రీ భూపేష్‌గుప్తా మాట్లాడుతూ, అస్సాంలో ఎన్నికలపై ఎన్నికలసంఘం వ్యవహరించిన తీరును సభ దృష్టికి తెచ్చారు. నామినేషన్ పత్రాలలో నూరింట 30 పత్రాలను తిరస్కరించడం వల్ల ఎన్నికల సంఘం ఆశ్చర్యం వెలిబుచ్చిందని ఆయన అన్నారు.

కాశ్మీర్‌లో ప్రజాస్వామిక వ్యవస్థ పని చేయడంలేదనీ, ఆ విషయం నిర్మొహమాటంగా అంగీకరించడం మంచిదనీ ఆయన పేర్కొన్నారు. కాశ్మీర్‌లో పార్లమెంటరీ సంస్థలను బలపరచాలనీ, విచ్ఛిన్నం చేయటం జరుగరాదనీ, ఈ పరిస్థితి బాధ్యత కేంద్రానిదేనని వెలువరిస్తూ, భారత సమ్యాలో అంతర్భాగమైన కాశ్మీర్ స్వయం నిర్ణాయక ప్రతిపత్తిని నిస్సందేహం చేయాలని ఆయనఅన్నారు.

శ్రీ బి. కె. పి. సిన్హా (కాం) మాట్లాడుతూ, శ్రీ గుప్తా ప్రసంగం కాశ్మీర్‌లో వేర్పాటువాదం "అవరిమితంగా జోక్యం" చేసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లున్నదన్నారు. కాశ్మీర్ ప్రతిపత్తిని రాజ్యాంగ నిర్ణయ సభ కాళ్ళ తీసివేసి నిర్ణయించివేసిందని ఆయన చెప్పారు. అయితే కాశ్మీర్ ప్రజల ఆర్థిక ప్రగతి, వర్తమాన సదుపాయాల వల్ల ప్రశ్న వహించకుండా కాశ్మీర్ రాజ్యాంగరీత్యా, న్యాయరీత్యా భారత్‌తో విలీనం చేయడం చాలదన్న కమ్యూనిస్టు సభ్యుల అభిప్రాయాలతో ఆయన ఏకీభవించారు.

శ్రీ సులంపబి అంటో (కాం) మాట్లాడుతూ, ఈ బిల్లువల్ల ఎన్నికల విషయంలో ప్రజలకు మిగతా దేశంతో సమానస్థాయికి వస్తుందని చెప్పారు. కాశ్మీర్‌లో ప్రజాస్వామిక ప్రక్రియ ఆరోగ్యకరమైన మార్గంలో నడుస్తున్నదని ఆయన తెలిపారు. ఎన్నికలు ఎవరికైనా అనుకూలించకపోతే, వారు ఎన్నికల దరఖాస్తులు చేయవచ్చునన్నారు.

శ్రీ వీరరంజన్‌వర్మ (జనసంఘం) మాట్లాడుతూ, కాశ్మీర్ భారతీయఅంతర్భాగమైతే రాజ్యాంగంలోని 370 వ అధికరణం ఇంకా ఎందుకు కొనసాగుతున్నదని ప్రశ్నించారు. కాశ్మీర్‌లో కోట్లాది రూపాయలు ధారపోస్తున్నా, కాశ్మీర్ భారత్‌ల మధ్య సంబంధాలు దినదినానికి, సంవత్సరం సంవత్సరానికి దిగజారిపోతున్నవనీ, ఇది శాస్త్రమనీ ఆయన విమర్శించారు.

తుంపులు తుంపులుగా బిల్లులు తెచ్చి ప్రయోజనం లేదనీ, కాశ్మీర్‌ను భారత్‌నుంచి వేరుగా వుంచడానికి దారితీసే చర్యలన్నింటినీ తొలగించే సమగ్రమైన బిల్లును ప్రవేశపెట్టాలనీ ఆయన వాదించారు.

శ్రీ ఎ. పి. చటర్జీ (అతివాద కమ్యూనిస్టు) మాట్లాడుతూ, భారత్‌లో విలీనం అయ్యేటప్పుడు కాశ్మీర్‌కిచ్చిన స్వయం నిర్ణయాధికారాన్ని గౌరవించాలన్నారు.

శ్రీ లోకనాథ్‌మిశ్రా (స్వ) మాట్లాడుతూ కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ 'వాలా విరకుతంగా' ప్రవర్తిస్తున్నారని, రాష్ట్రంలో ఎవరైనా కాంగ్రెసును వ్యతిరేకిస్తే వారిని 'జాతీయ వ్యతిరేక'లుగా చిత్రించడం జరుగుతున్నదని విమర్శించారు.

సాదిక్ ప్రకటన

కాశ్మీర్ భవిష్యాన్ని భారత్‌తో ముడిపెట్టుకోవాలని కాశ్మీర్ ప్రజలే నిర్ణయించుకున్నారని, భారత్‌తో విలీనానికి సంబంధించిన పత్రంపై సంతకం చేయడానికి 1947 లో అప్పటి మహారాజా వెనుకాముందు చూస్తున్నప్పుడు, ప్రజల మద్దతుతో షేక్ అబ్దుల్లా ఆయనను ఒత్తిడిచేసి ఆమోద ముద్ర వేయించారని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ జి. ఎం. సాదిక్ నిన్న శ్రీనగర్‌లో జిల్లాకాంగ్రెస్ కార్యకర్తల సభలో ప్రసంగిస్తూ చెప్పారు. ఈ విలీనాన్ని తిరిగి ప్రజలు ఆమోదించవలసిన అవసరం వున్నదన్న వాదనను ఆయన ఖండించారు.

అబ్దుల్ గనీ గోనీ ప్రకటన

షేక్ అబ్దుల్లా గనుక ప్రస్తుతం రాష్ట్ర

Printed and Published for Nagesware Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor : S Sambha Prasad, Phone : Vijayawada 5667, 926.

అస్సాంలో అరెస్టయిన కమ్యూనిస్టులు

నాగభూమిలో రహస్యసైనిక శిక్షణ పొందినట్లు వెల్లడి

జోర్హాట్, మార్చి 24—అస్సాంలో స్వతంత్ర కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అతివాద కమ్యూనిస్టులు జరిపిన కుట్ర సందర్భంగా అరెస్టు అయిన 18 మంది వ్యక్తులలో (వీరిలో ముగ్గురు నాగాలు) పదకొండు మంది గత ఏడాది ఆరంభంలో నాగభూమిలోని వివిధ అజ్ఞాత సైనిక శిబిరాలలో ఆయుధాలను ఉపయోగించడంలో శిక్షణ పొందారు.

పోలీసులు నిన్న ఇక్కడ ఈ విషయాన్ని తెలియజేస్తూ, ఈ పదకొండుమంది శిక్షణ పొందిన అనంతరం ప్లాస్టిక్ బాంబులతో తమ తమ గ్రామాలకు తిరిగి వచ్చారని, వారు ఆ బాంబులను గత ఏడాది ఫిబ్రవరి, మార్చినెలల్లో టిటాబార్, మరియానీ రైల్వే స్టేషన్‌ల మధ్య రైలుమార్గం ప్రేల్చి వేతకు ఉపయోగించారని పోలీసులు చెప్పారు.

అరెస్టయిన వ్యక్తులను ప్రశ్నించడం కొనసాగుతోంది.

జోర్హాట్ అతివాద కమ్యూనిస్టు నాయకుడు షా సయ్యద్ హుస్సేన్ ఇంకా పరారీలోనే వున్నారని వారు చెప్పారు.

—:o:—

ఇంజనీర్ల పదవీ విరమణ వయస్సు

మద్రాసులో 55 గా నిర్ణయం

మద్రాసు, మార్చి 23 మద్రాసు ప్రభుత్వం, తమ ఇంజనీర్లపదవీ విరమణ వయస్సు 55 సంవత్సరాలకు స్థిర పరచింది. నేటి మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం చేశారు.

ఇంతకుముందు 50 సంవత్సరాల వయస్సులో రిటైర్ కావాల్సిన నిర్ణయాన్ని మార్పు చేసినట్లు పబ్లికువర్క్సు మంత్రి శ్రీ కరుణానిధి నేడు శాసనసభలో ప్రకటించారు. కొత్తనిర్ణయం వల్ల ఇంజనీర్లతో విరుద్యోగ సమస్య కొంతవరకు పరిష్కారం కాగలదన్నారు.

—:o:—

మైసూరులో మద్య నిషేధం

బెంగుళూరు, మార్చి 23 : మైసూరు రాష్ట్రంలో మూడు తాలూకాలుమినహా మిగతా అన్ని ప్రాంతాలలోను జూలై ఒకటినుంచి మద్య నిషేధం పూర్తిగా రద్దుచేస్తారు.

ఆర్థికమంత్రి శ్రీ రామకృష్ణహెగ్డే నేడీ విషయం ప్రకటించారు. మద్య నిషేధంఅమలు జరగని తాలూకాలు జాంఖండి, చామరాజనగర్, యెల్లందూర్.

13 లక్షల ఎకరాల బంజర్ల పంపిణీ

శాసన మండలిలో ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 23

రాష్ట్రంలో భూమిలేని బీదవారికి 12 నుంచి 13 లక్షల ఎకరాలవరకు బంజరు భూములను పంచిపెట్టినట్లు నేడు శాసన మండలిలో ఒక ప్రశ్నకు సమాధానంయిస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

ఇటీవల ప్రత్యేక సిబ్బందిని నియమించారని, ఒక లక్ష ఎకరాల భూములనుకూడా పంపిణీ చేశారనీ ఆయన తెలిపారు. నెల్లూరు, అనంతపురంజిల్లాలలో లక్ష ఎకరాల పంతును అదిలాబాద్‌లో 50 వేల ఎకరాల బంజరు భూమి ఉన్నదనీ, కానీ అది సేద్యానికి ఉపయోగపడదనీ అన్నారు.

శ్రీ డి. గోవిందరాజులు, శ్రీ వై.సి. కృష్ణారావు అడిగిన ప్రశ్నకు సహకార శాఖామంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డి జవాబిస్తూ, భూమిలేని బీదవారికి రెండున్నర ఎకరాల పల్లం లేదా, అయిదు ఎకరాల మెట్ట వంతున ఇచ్చినట్లు చెప్పారు.

శ్రీ వి. రామారావు, శ్రీ వై.సి. రంగారెడ్డి అడిగిన ప్రశ్నకు ఆరోగ్య శాఖామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు బదులు చెబుతూ, 1965—66లో 9222 లూప్‌లనుబావుర్చడం జరిగిందని చెప్పారు. వీటిలో సుమారు 12 మందికి సంబంధించి యివి విఫలమయ్యాయన్నారు. ఎడతెరపి లేకుండా రక్తస్రావం, మరికొన్ని సందర్భాలలో వెలసరికి ముందే రక్తస్రావం ముప్పుగు కారణాలవల్ల లూప్‌లను తీయించివేసికొన్నారు. కాని ఇవి తాత్కాలికమైనవని మాత్రమేననీ, చికిత్స చేయగా అవి చక్కబడ్డాయనీ చెప్పారు.

శ్రీ కూర్మాచార్యులు ప్రశ్నకు బదులు చెబుతూ, ఈ పద్ధతి స్త్రీల ఆరోగ్యానికి హానికరంకాదని తేలిందని అన్నారు.

శ్రీ ఎ. జోసెఫ్‌కు సమాధానం చెబుతూ, నెల్లూరు ప్రభుత్వ హెడ్‌క్వార్టర్స్ అను పత్రికి వర్తమాన ఆర్థిక సంవత్సరంలో రు. 5 కోట్లు కేటాయించినట్లు మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమం దశలవారీగా అమలుజరుగుతోంది. ఈ పని పూర్తికావడం డబ్బు లభ్యం కావడంపై ఆధారపడి ఉంది

—:o:—

గోర్కీ ప్రత్యేక స్టాంపు

న్యూఢిల్లీ, మార్చి 23: సుప్రసిద్ధ సోవియెట్ రచయిత మాక్సింగోర్కీ శతజయంత్యుత్సవ సందర్భంగా తంతితపాలా శాఖ మార్చి 28 వ తేదీన 15 పైసల ప్రత్యేక తపాలా బిళ్ల విడుదల చేస్తున్నది.



ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా. డి. ఎస్. రెడ్డి ఈ నెల 20 న ప్రారంభోత్సవంచేసిన ఖమ్మం ఆంధ్రమహిళా కళాశాల భవనం

చిన్ననీటి వనరులకు ప్రాధాన్యం ఇవ్వాలి

శాసనసభలో పలువురు సభ్యుల సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 23 :

ఆహారోత్పత్తికి సహాయకారిగాఉండే చిన్ననీటి వనరుల నిర్మాణానికి ప్రాధాన్యం యివ్వాలని నేడు శాసన సభలో నీటిపారుదల, పంచాయతీరాజ్, పురపాలక వ్యవహారాలు మున్నగు శాఖలకు సంబంధించిన బడ్జెట్ పద్దులపై చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు కోరారు.

డెల్టా జిల్లాలకు చెందిన సభ్యులు తమ ప్రాంతాలలో డ్రయినేజి పథకాలను వెంటనే అమలు చేయాలని కోరారు. డ్రయినేజి సెస్‌నువెల్లించడానికిరైతులుసిద్ధంగాఉన్నారని, అయితే ఈ సెస్ ద్వారా వచ్చే మొత్తంలో మాత్రమే మొత్తం పథకం అమలును పూర్తి చేయాలని ప్రభుత్వం చూడకూడదనీ వారు అన్నారు.

శ్రీ కె.సోమేశ్వరరావు(కాం) కృష్ణాడెల్టాలో డ్రయినేజి పథకాలను శీఘ్రంగా అమలు చేయాలి. హరిజన సంక్షేమ పథకాలకు కేటాయించిన కొద్ది లక్షల మొత్తమైనా, దాని నుద్దేశించిన వారికి చేరడంలేదు.

శ్రీ ఎ. నరసింహారావు (కాం) దుర్భిక్షానికి గురియయిన రాయలసీమ ప్రాంతంలో చిన్ననీటి వనరుల నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వవలసి ఉందన్నారు. క్షామ నివారణ పథకాలకు తగినంత మొత్తాన్ని కేటాయించనందుకు ఆయన అసంతృప్తిని తెలియజేశారు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (డి.ఎస్.) మాట్లాడుతూ, రాజకీయ వ్యతిరేకులను అణచివేయడానికి అధికారంలో ఉన్న పార్టీ పోలీసు యంత్రాంగాన్ని వినియోగించుకొంటోందని విమర్శించారు. ముఖ్యమంత్రికి తాము ఇచ్చిన విజ్ఞప్తి పత్రంలో పోలీసులు పెడుతున్న యిబ్బందులను వివరింపామనీ, ఆ సంఘటనలపై పూర్తి దర్యాప్తు జరగాలనీ కోరారు.

శ్రీ సి. హెచ్. వెంకటరత్నం (కాం) మాట్లాడుతూ, శ్రీకాకుళం జిల్లాలో ఏలేరు రిజర్వాయర్ పథకాన్ని శీఘ్రంగా పూర్తి చేయాలని కోరారు.

శ్రీ కె. ప్రభాకరరావు (కాం) తాలూకా స్థాయిలోని అభివృద్ధి కార్యక్రమాల అన్నిటినీ ఒకే చీఫ్ ఇంజనీర్‌కు కేటాయించాలని సూచించారు. పంచాయతీరాజు విధానంవల్ల అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలలో ఉత్సాహం వచ్చిందనీ, ప్రజల కోర్కెలను ప్రభుత్వం అమలు చేయలేనంత అధికంగా ప్రజలు అభివృద్ధి కార్యక్రమాలను కోరుతున్నారన్నారు.

పంచాయతీ సమితులను పునర్వ్యవస్థీకరించాలని కోరుతూ, వీటిని శాసన సభ

(మిగతా 5 వ పేజీలో

అమెరికా యుద్ధ విధానంలో మార్పు

జాన్సన్ నిర్ణయంపై కెనెడీ వ్యాఖ్య

న్యూయార్క్, మార్చి 24 : వియత్నాం నుంచి జనరల్ వెస్ట్‌మోరెల్‌లాండ్‌ను వెనుకకు పిలిపించి వేయాలన్న అధ్యక్షుడు జాన్సన్ నిర్ణయం, అమెరికాప్రభుత్వ యుద్ధ విధానంలో కొత్త మార్పును సూచిస్తోందని సెనెటర్ రాబర్ట్ కెనెడీ నిన్న ఇక్కడ అన్నారు.

అమెరికా అధ్యక్ష పదవికోసం డెమోక్రాటిక్‌పార్టీ అభ్యర్థిత్వానికి తాను చేస్తున్న పోటీని ఉపసంహరించుకోనడానికి ఈ నిర్ణయం చాలా ఆలస్యంగా వచ్చిందని ఆయన అన్నారు.

"నేను పోటీ చేయదలచి ప్రచారం ప్రారంభించాను, చివరి వరకు రంగంలో ఉంటాను" అని ఆయన చెప్పారు.

అమెరికాప్రభుత్వం తన యుద్ధ విధానాన్ని పున: పరిశీలించుకుంటున్నదని ఉపాధ్యక్షుడు హంఫ్రీ ఇటీవల చేసిన ప్రకటనపట్లకూడా ఆయన హర్షం వెలిబుచ్చారు. అయితే సైనిక నాయకత్వంలో మార్పు మూలంగా వ్యూహములోకూడా మార్పు వస్తుందా అన్న సందేహాన్ని ఆయన వ్యక్తంచేశారు.

తూర్పు ఐరోపా కమ్యూనిస్టు నాయకుల రహస్య సమావేశం

చెకోస్లోవాకియాలో అమలుచేస్తున్న సంస్కరణలపై డ్యూబెక్ వివరణ

డ్రెస్‌డెన్, తూర్పు జర్మనీ, మార్చి 24: తూర్పుఐరోపా కమ్యూనిస్టునాయకులు రహస్య సమావేశాలు కోసం నిన్న ఇక్కడ సమావేశమైనారు. చెకోస్లోవాకియా కమ్యూనిస్టుపార్టీ అధినేత అలెగ్జాండర్ డ్యూబెక్, తమ దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ దెనగా ఇటీవల తీసుకున్న చర్యలను ఈ సమావేశంలో వివరిస్తున్నట్లుగా భావిస్తున్నారు.

డ్రెస్‌డెన్ కొత్త టవున్ హాలులో జరుగుతున్న ఈ సమావేశంలో శ్రీ డ్యూబెక్‌తోపాటు ఎవరు పాల్గొంటున్నారన్నది అధికారయుతంగా ఏమీ తెలియలేదు. అయితే సోవియెట్‌పార్టీ నాయకుడు శ్రీ లియొనిడ్ బ్రెజనివ్‌కూడా వచ్చారన్న వూహాగానాలు జరుగుతున్నాయి.

తూర్పు జర్మనీ పార్టీ నాయకుడు వాల్టర్ ఉల్‌బ్రైట్‌కూడా సమావేశంలో తప్పకుండా ఉండి ఉంటారనుకొంటున్నారు. ఎందుకంటే ఆయన కారు టవున్‌హాలు బయటవున్నది. పోలెండ్, హంగరీ నాయకులుకూడా వచ్చిన సూచనలు కన్పిస్తున్నాయి.

పెక్కు సోషలిస్టు దేశాల సమావేశంజరుగుతున్న డ్రెస్‌డెన్‌కు శ్రీ డ్యూబెక్, చెకోస్లోవాకియా కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధివర్గం, ప్రభుత్వ ప్రతినిధివర్గం బయల్దేరి వెళ్లినట్లు చెక్ వార్తాసంస్థ సెటెకా నిన్న ఒప్పయం తెలియజేసింది.

చెక్ ప్రతినిధివర్గంలో ప్రధాని జోసెఫ్ లెనార్ట్‌గాని, ఉపప్రధాని ఆల్డ్రిచ్ సెర్నిక్‌గాని ఉన్నట్లు భావిస్తున్నారు.

అధ్యక్షుడు ఆంటోనిన్‌నొవోట్నీ రాజీనామా చేసిన దరిమిలా చెకోస్లోవాకియాలో తీవ్రమైన పరిపాలనా సంస్కరణలను అమలుపరిచేందుకు పార్టీ ప్రథమ కార్యదర్శి శ్రీ అలెగ్జాండర్ డ్యూబెక్‌కు ఇతోధికమైన అవకాశాలు ఉన్నాయి.

ఈ యువకమ్యూనిస్టు నాయకునికి విస్తృతమైన మద్దతున్నది. అధ్యక్షుడు నొవోట్నీ వారసుని ఎన్నిక తేదీని నిర్ణయించడానికి చెకోస్లోవాకియా పార్లమెంటు అధ్యక్ష వర్గం మంగళవారమునాడు సమావేశం అవుతుంది.

రాష్ట్ర మిల్లర్ల సభ: ఏప్రిల్ 6 న

తెనాలి, మార్చి 24 : ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్ల మహాసభ ఏప్రిల్ 6న తెనాలిలో జరుగుతుందని రాష్ట్ర సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. రోశయ్య నేడు ఒక ప్రకటన చేశారు. దాళ్వాపంట తాలూకు బియ్యం సేకరణ సమస్యలు ఈ సభలో ప్రధాన చర్చనీయాంశం. మంత్రి శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు సభకు అధ్యక్షత వహిస్తారు. సి వి రెడ్డి పల్లయిల మంత్రి శ్రీ వి. బి. రాజు ప్రారంభోత్సవం చేస్తారు.

240 మంది ఆర్. టి. సి ఉద్యోగులపై కేసులు

శాసన మండలిలో ముఖ్యమంత్రి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 23—నిబంధనలను సరిగా పాటించనందుకు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన కొద్ది మంది ఉద్యోగులపై మాత్రం ఆంధ్రప్రదేశ్ మోటార్ వాహనాల చట్టం క్రిందను,నిబంధనల క్రిందను కేసులు పెట్టినట్లు నేడు శాసన మండలిలో శ్రీ వి. రమణరావు, శ్రీ వై. సి. రంగారెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

బస్సులలో ఓవర్ లోడింగ్, బస్సులను అవసరంగా నడపడం, బస్సు లేదా పర్మిట్‌టోకెన్ లను చూపకపోవడంవల్ల ఈ కేసులను పెట్టారన్నారు.

కొన్ని నిబంధనలను అతిక్రమించినందుకు గాను ఈ చట్టం క్రింద 1960 నుంచి 66 వరకు 240 మంది ఆర్. టి. సి. ఉద్యోగులపై కేసులను పెట్టారనీ, కొన్ని డిపోల మేనేజర్లు, కండక్టర్లు, డ్రైవర్లు మున్నగువారిపై ఈ కేసులు ఉన్నాయనీ అన్నారు.

సైన పేర్కొన్న తప్పులను చేసినవారిపై కఠిన చర్యతీసికొంటున్నట్లు రోడ్డు రవాణా సంస్థ తెలియజేసింది.

శాసన మండలి అధ్యక్షుడు శ్రీ జి.బ్రహ్మయ్య అధ్యక్ష స్థానంలో ఉన్నారు.

బుగ్గేరు నదిపై కాజ్‌వే నిర్మాణం

ప్రభుత్వం పరిశీలిస్తోందని పంచాయతీ రాజ్ మంత్రివెల్లడి

హైదరాబాద్, మార్చి 23—నెల్లూరు జిల్లాలో అత్మకూరు, సోమశిల మధ్య బుగ్గేరు నదిపై ఒకకాజ్‌వే నేను నిర్మించే విషయాన్ని గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు శాసనసభలో పంచాయతీరాజ శాఖా మంత్రి శ్రీ తోట రామస్వామి చెప్పారు.

నెల్లూరుకు చెందిన ఇద్దరు కాంగ్రెస్ సభ్యులు ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై ఒక ప్రకటనచేస్తూ, శ్రీ రామస్వామి పై విషయం చెప్పారు.

తూర్పు జర్మనీ పార్టీ నాయకుల రహస్య సమావేశం

హంగ్రీలో వాలావద్ద మృతవీరుల స్మృతి చిహ్నం

జాతికి అంకితం

పిరోజ్‌పూర్, మార్చి 24— ఇక్కడకు ఆరుమైళ్ళ దూరంలో హుస్సేన్‌వాలా సమీపంలో భారత్ పాకిస్తాన్ సరిహద్దువల్ల మృతవీరులు భగత్‌సింగు, రాజగురు సుఖదేవ్, బి. కె. దత్‌ల స్మృత్యర్థం 1—84 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన సమాధిని పంజాబు ముఖ్యమంత్రి శ్రీ లక్ష్మణ్‌సింగ్‌గిల్ నిన్న జాతికి అంకితం చేశారు.

పవిత్రమైన ఈ ప్రాంతం భారతదేశపు ముఖద్వారం కాగల రోజులు ఎంతో దూరంలో లేవని ఆయన అన్నారు.

భారత్, పాకిస్తాన్ ప్రజలకు ఈ సమాధి శాశ్వత స్వేచ్ఛాసందేశాన్ని యివ్వగలదన్నారు. సమాధి ప్రాంతాన్ని అభివృద్ధి పరచవలసిందిగా రక్షణశాఖను కోరడం జరిగిందన్నారు.

మృతవీరులకు శ్రీ గిల్ శ్రద్ధాంజలిఘటిస్తూ వారువేసిన త్యాగాలు భారతీయ చరిత్రగతిని కొత్తమలుపుకు త్రిప్పాయన్నారు. వారి త్యాగ నిరత దేశప్రజలకు ఒక గుణపాఠమన్నారు. అంతకుముందు పోలీసులు ఆయుధాలను తిప్పి పట్టుకుని మృతవీరులకు తమ శ్రద్ధాంజలి ఘటించారు.

బెంగాల్ విప్లవ వీరుడు శ్రీ కిరన్ దాస్ మాట్లాడుతూ హుస్సేన్‌వాలా భారతప్రజలకు తీర్థస్థల మయినదని,రామాయణం, మహాభారతాల సంగమస్థలంగా యిది రూపొందినదని అన్నారు.

రాజమండ్రి మునిసిపల్ సిబ్బంది విజ్ఞప్తి

రాజమండ్రి, మార్చి 23 : రాజమండ్రి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. చినస్వామి, కార్యదర్శి శ్రీ ఎం. సింహాచలం మున్సిపల్ కార్యదర్శికి విజ్ఞప్తి పత్రం సమర్పిస్తూ జనవరి 1వ తేదీనుంచి ఇవ్వవలసిన అదనపు కరువుభత్యం ఇవ్వబడటం లేదనీ, దుస్తుల సరఫరా చాలా విపరీతంగా జాప్యంచేయబడి ఇంతవరకూ ఇవ్వనే లేదనీ, కనుక ఇవి వెంటనే ఇప్పించే ఏర్పాటు చేయించమనీ అభ్యర్థించారు. (స్వ.వి.)

లాసానే, మార్చి 24—అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం గ్రెనోబుల్ సమావేశంలో తీసుకున్న చర్యను చాలా తప్పుగా అర్థంచేసుకోవడం జరిగిందని సంఘం అధ్యక్షుడు శ్రీ అవెరీ బ్రుండేజ్ నిన్న ఒక ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ పద్మనాభ (వాల్‌టాక్సు రోడ్—మద్రాసు) లో డిక్కిరిసిన జనసందోహంతో 2 వ వారం నడుస్తూన్న రోజూ 3 ఆటలు

ఆజం ఆర్టుస్వారా తల్లి ప్రేమ (తెలుగు)

నిర్మాత : M. ఆజమ్ : : దర్శకత్వం : శ్రీకాంత్

పద్మశ్రీ ఎన్. టి. రామారావు, సావిత్రి, కాంచన, రామ్మోహన్, రేలంగి, నాగభూషణం, పద్మనాభం, గీతాంజలి మొదలగువారు నటించిన చిత్రం.

కృతజ్ఞత

నా కుమార్తె చి. సౌ. జయశ్రీ కుమ్మా చుండూరి వాస్తవ్యులు శ్రీ కె. వెంకటరమణనాయుడుగారి కుమారుడు చి. రవీంద్ర బి.ఎస్‌సి. కుమ్మా 17—3—68న చుండూరిలో జరిగిన వివాహ ముహూర్తమునకున్నూ 20—3—68వ మద రాసు ధర్మప్రకాశ్‌లో జరిగిన ఆహ్వానమునకు స్వయముగా నిచ్చేసి వధూవరులను నాశీర్వదించిన వారికిన్నీ శుభాశీస్సులు తెలియపరచినవారికిన్నీ, ఇందుమూలముగా నా అభివందనములు తెలియపరచుచున్నాను. తమ విధేయుడు,

K. పాపారావు,

(K. మోహన్ బ్రదర్స్ & K. R. పమ్మిగం నృత్యం కంపెనీ, మద్రాసు—21)

ఉగాది పండుగకై

ప్రత్యేక తయారీ

హాండ్‌లూమ్ హౌస్
సమర్పించు
పలు రకముల నూలు
మరియు సిల్కు బట్టలను
ఒకసారి వచ్చిచూసి
మీకు నచ్చినవి
ఎన్నుకోండి

హాండ్ లూమ్ హౌస్
9, రతన్ బజార్, మద్రాసు-3.

"ధనసహాయమే నాకు తోపించింది"

"భూమివుంది
శ్రమకోర్చి పనిచేసే ధైర్యముంది.
కాని అసలు కావలసినది ధనం?
ఐ.ఒ.బి. శరణ్యాన్నిస్తుంది."

అడుగడుక్కీ డబ్బు అవసరంగానే వుంటుంది. వ్యవసాయపు పనిముట్లు. పంపుసెట్లు, విత్తనాలు ఎరువులు. చీడపూతి నాశినులు' కొనుక్కోడానికి వ్యవసాయానికయ్యే ఇతర ఖర్చులు వగైరా ఎన్నో అవసరాలు ఎంతెంతో ముఖ్యమైనవి.
ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారి వ్యవసాయక ఫైనాన్స్ విధానము వ్యక్తిగత అప్పు విధానము కావలసిన సొమ్మును కల్గింపజేస్తుంది.
మీ పంట ఏదైతేనేమి ధనలోపంవల్ల దాన్ని చెడగొట్టుకోవద్దు.
దగ్గరగావున్న ఐ.ఒ.బి. ఏజెంటును సంప్రతించండి.
అతడు ఉపకరించే మార్గాన్ని సూచింపగలడు.

ఐ.ఒ.బి. మీ పరిచయానికి ఎంత చిన్నదైనా మీ సేవకు పెద్దదే

ది ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు : 151 మౌంటు రోడ్డు, మద్రాసు-2
M. Ct. ముత్తయ్య, ఛేర్మన్. A. M. కరిరేశన్, జనరల్ మేనేజర్ (offg)

IOB-4520

IOB
THE INDIAN OVERSEAS BANK LIMITED MADRAS
ఐ.ఒ.బి.
దీనిని కలిగిస్తారు

మీ సమీపమందలి ఐ. ఒ. బి. బ్రాంచీలు :

విజయవాడ : మునిసిపల్ ఆఫీస్ రోడ్; గవర్నర్‌పేట : 27_6_32 ప్రకాశం రోడ్; ఏలూరు : టి. ఎన్. నెం. 7/215 మెయిన్ బజార్; గుంటూరు : ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ మెయిన్ ట్రంక్ రోడ్; బ్రాడీపేట : 5_37_116, 4వ లైను; హైదరాబాద్ : 5_1_743 బ్యాంక్ వీధి, సుల్తాన్ బజార్; కాకినాడ : 14_28_1_7బి [illegible] రోడ్; మచిలీపట్నం : 22/3&1, జగన్నాథపురం; నెల్లూరు : 14/286, ట్రంక్ రోడ్; రాజమండ్రి : 15/218, మెయిన్ రోడ్; విశాఖపట్నం : పి. బి. నెం. 10, మెయిన్ రోడ్.